ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారము, మార్చి 2, 2006


12 వ శా.స. VI స. వాల్యూం -- II నంబరు --6

శక సంవత్సరము - 1927, ఫాల్గుణం - 11


## THURSDAY, THE 2nd MARCH, 2006


12 L.A. VI S. VOL-- II No. - 6

11 - Phalgun , 1927 - S.E.


#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.


LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా.(శ్రీమతి) కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( ఆరవ సమావేశము : పన్నెండవరోజు )

**గురువారము, మార్చి 2, 2006**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**3.** నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాత పూర్వక సమాధానములు(అనుబంధము –1)

**4.** సభాసమక్షంలో ఉంచిన పత్రములు

**5.** **2006–2007**సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) పై

గ్రాంట్ల కొరకు అభ్యర్థన – మొదటిరోజు

అభ్యర్థన నెం. **XXXIII (33) -** పెద్దతరహా, మధ్య తరహా నీటిపారుదల

అభ్యర్థన నెం. **XXXIV (34) -** అడవులు,పర్యావరణం శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, చిన్న తరహా నీటిపారుదల

అభ్యర్థన నెం. **XXXV (35) -** సమాచారం, పౌర సంబంధాలు, ఇంధనం, బొగ్గు గనులు

అభ్యర్థన నెం. **XI (11) -** రోడ్లు, భవనాలు, ఓడరేవులు (ప్రతిపాదించబడినవి)

**6.** సభా కార్యక్రమము


-----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: I have received the following Adjournment Motions:

1. Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao garu and others regarding alienation of thousands of acres of Government land in Telangana region especially around Hyderabad and in Ranga Reddy Districts to private organisations is disallowed.

2. Adjournment Motions given notice of Sri N.Narsimhaiah, Sri Ch.Venkat Reddy, Sri Akbaruddin Owaisi and others regarding expression of resentment on the visit of Sri George W. Bush, President of America to Andhra Pradesh is also disallowed.

3. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the steps to be taken to control the prices of essential commodities in the context of recent Union Budget is disallowed.

4. Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu regarding establishment of SSC Examination Centre at Mannegudam in Karimnagar District is disallowed.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్)ః సార్, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి, సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు .

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్)ః బుష్ మేక వన్నె పులి సార్, ఇది మేక తోలు కప్పుకున్న పులి సార్. వాడు మనిషి కాదు, మానవ మృగం సార్, యుద్ధోన్మాది, మన రుచి చూస్తే ఇక వదలిపెట్టడు సార్. ఈస్ట్ ఇండియా కంపెనీ వారసులు సార్ వీళ్లంతా.

MR.SPEAKER: All the Adjournment Motions have been disallowed. You are all senior Members and also aware of all the rules of procedures, practices and conventions. ఏఏ అంశాలను ఏఏ పద్ధతుల్లో ఎక్కడ లేవనెత్తాలనే విషయానికి సంబంధించి మీకందరికీ పూర్తి అవగాహన వుంది. దయచేసి సహకరించండి, we will get into the Agenda.

శ్రీ నోముల నర్సింహయ్యః ఈ సభ ద్వారా ప్రజలకు తెలియాలి గదా సార్. వీడు మానవుడు కాదు, మానవ మృగం .

(ఈ దశలో సిపిఐ, సిపిఎం పార్టీ సభ్యులు – బుష్ గో బ్యాక్, స్వేచ్ఛా భారతం వర్ధిల్లాలి, ప్రపంచ ప్రజల హక్కులు దిగమింగే బుష్ గో బ్యాక్ – అని వ్రాసి వున్న బ్యానర్లను సభలో ప్రదర్శించారు. అదే విధంగా ఎంఐఎం పార్టీ సభ్యులు – we do'nt want Bush go back - అని వ్రాసి వున్న బ్యానర్లను ప్రదర్శించారు. )

శ్రీ నోముల నర్సింహయ్యః సార్, వీడు ఎటువంటి వాడో ప్రజలకు తెలియాలి గదా . వీడు మానవ మృగం సార్.

మిస్టర్ స్పీకర్ ః రూల్స్ ప్రకారం, ప్రొసీజర్ ప్రకారం, చర్చల ద్వారా ప్రజలకు తెలియజేస్తే బాగుంటుంది. ప్రజలకు తెలియజేయవలసిన పద్ధతి ఇది కాదు.

శ్రీ నోముల నర్సింహయ్యః ప్రజల ఆందోళనను ఇక్కడ ఎక్స్‌ప్రెస్ చేస్తున్నాం సార్.

శ్రీ జి. కిషన్ రెడ్డి ః అధ్యక్షా, ప్రజా సమస్యల గురించి మాట్లాడకుంటే ఎలా? ధరలు పెరిగాయి, వాటి భారం మోయలేక పోతున్నారు .

మిస్టర్ స్పీకర్ ః ప్రజా సమస్యలను చర్చించడానికి ముందు ఎజెండా ఫైనలైజ్ చేసి ఆ ఎజెండా ప్రకారం వెళ్లాలి.

డా. జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్) ః సార్, వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు, మల్టీ నేషనల్ కంపెనీలకు ధారాదత్తం చేసోంది ప్రభుత్వం . రాబోయే కాలంలో ప్రజావసరాలకు ఉపయోగించవలసిన భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పనంగా అప్పజెబుతోంది ప్రభుత్వం . కావున ఈ విషయం చర్చించవలసిన అవసరం ఎంతైనా వుంది. దయచేసి చర్చకు అనుమతించండి.

మిస్టర్ స్పీకర్ ః రూల్స్, ప్రొసీజర్ ప్రకారం మీరు ఇచ్చిన వాయిదా తీర్మానాలు తిరస్కరించబడ్డాయి. మీరు మరొక ఫార్మ్‌లో రండి, provision is not there. Provision లేని అంశాలపై ఏమీ చెప్పలేను.

శ్రీ నోముల నర్సింహయ్య ః ప్రజలకున్న ఆందోళన వ్యక్తం చేస్తున్నాం సార్. ఈస్ట్ ఇండియా కంపెనీ వారసులు సార్ వీళ్లు. మన దేశాన్ని దోచుకోవడానికి వస్తున్నారు.

MR. SPEAKER : Kindly go through the Rules, Procedure, Practices, Conventions. ఇవన్నీ చదివిన తర్వాత నా ఛేంబర్‌లో కలవండి, వాటిని ఏ పద్ధతిలో టేకప్ చేయాలో kindly enlighten me.

శ్రీ నోముల నర్సింహయ్య ః ప్రజా సమస్యల గురించి చర్చించడానికి ఎజెండా దేనికి సార్. మన దేశాన్ని దోచుకోవడానికి వస్తున్నారు. మన రుచి చూస్తే వదలిపెట్టరు.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి)ః అధ్యక్షా, భారతదేశం పై పెత్తందారీ చేస్తున్నారు.

డా. జి. విజయరామారావు ః తెలంగాణా ప్రాంతంలోని విలువైన ప్రభుత్వ భూములను పారిశ్రామికవేత్తలందరికీ ధారా దత్తం చేస్తున్నారు సార్. భవిష్యత్తులో, రాబోయే కాలంలో ఈ ప్రాంతంలోని ప్రజల అవసరాలకు ఉపయోగించవలసిన భూము లను ప్రభుత్వం బడా వ్యాపారులకు, బడా భూస్వాములకు ధారాదత్తం చేస్తోంది. ఈ ప్రాంతంలోని ప్రజలకు ఏమాత్రం ఉప యోగం లేకుండా పోతోంది.

(ఈ దశలో సిపిఐ, సిపిఎం మరియు ఎంఐఎం పార్టీ సభ్యులు – బుష్ గో బ్యాక్ – అని నినాదాలు చేశారు.)

MR. SPEAKER : You are anxious. You have given Adjournment Motions. While disallowing them, I have told you that there is a provision. ఈ రోజు నుంచి డిమాండ్స్ వున్నాయి, అగ్రికల్చర్, ఇరిగేషన్ తదితర డిమాండ్స్ మీద చర్చ టేకప్ చేస్తున్నాం . The Adjournment Motions have been disallowed. It cannot go on like this.

DR. G. VIJAYARAMA RAO : Depending upon the seriousness of the issue, you can take a decision Sir.

MR.SPEAKER: You please show me rules, I will try to help you out.

శ్రీ చాడా వెంకటరెడ్డి : బుష్ రాక సందర్భంగా దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి సార్ దేశ వ్యాప్తంగా .

MR.SPEAKER: You please meet me in my chambers during Tea Break, I will decide. ఈరోజు డిమాండ్స్ మొదలవుతున్నాయి. ఇరిగేషన్, రూరల్ డెవలప్‌మెంటు వంటి అనేక అంశాలున్నాయి.

డా. జి. విజయరామారావు : స్పీకర్ సార్, తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన ప్రభుత్వ భూములన్నింటినీ కూడా పారిశ్రామికవేత్తలకు, మల్టీ నేషనల్ కంపెనీలకు ప్రభుత్వం ధారాదత్తం చేస్తోంది. దీన్ని తక్షణమే నిలిపివేయాలి. భవిష్యత్తులో, రాబోయే కాలంలో పేద ప్రజల ప్రయోజనాల కోసం వాడవలసిన భూములన్నింటినీ కూడా ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తోంది ఈ ప్రభుత్వం . రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు చుట్టు ప్రక్కల వున్న వేలాది ఎకరాల తెలంగాణా ప్రాంత ప్రభుత్వ భూములను మల్టీ నేషనల్ కంపెనీలకు, బడా వ్యాపారవేత్తలకు ఈ ప్రభుత్వం ధారాదత్తం చేస్తోంది. దీన్ని అరికట్టకపోతే తెలంగాణ ప్రాంతానికి పెద్ద ఎత్తున అన్యాయం జరుగుతుంది.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి) : సార్, ఎస్ఎస్‌సి పరీక్షల కోసం ఆడపిల్లలు పన్నెండు కిలోమీటర్లు నడిచి వెళుతున్నారు. అక్కడ ఎగ్జామ్ సెంటర్ లేదు. Please, suspend Subbarao, ఆయన సరిగా పని చేయడం లేదు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మనకున్నటువంటి నియమ నిబంధనల ప్రకారం తమరి అనుమతితో ఏదైనా విషయాన్ని సభలో చర్చించుకోవచ్చు . ఉదాహరణకు, బుష్ ఈ రాష్ట్రానికి రావడం ఇష్టం లేక బుష్ గో బ్యాక్ అని నిరసించే పార్టీలు గాని, సంస్థలుగాని కొన్ని వున్నాయి. వారివారి నిరసనలు తెలియపరుస్తున్నారు. అలాగే ఢిల్లీలో కొంతమంది వ్యతిరేకిస్తున్నారు, ఇప్పటికే బుష్ ఢిల్లీకి రావడం జరిగింది.
ఉ.8.40

ఆయన ప్రోగ్రామ్ ప్రకారం ఇక్కడికి వస్తారు. నా విజ్ఞాపన, మీ ప్రొటెస్ట్ వారికి వినపడిందా? మీకు వ్యతిరేకంగా ఉందని వ్యక్తం చేశారు. శాసనసభలో మిగిలిన బిజినెస్‌ను ప్రక్కకు పెట్టి ఈ విషయాల మీద చర్చ చేస్తే అల్టిమేట్‌గా ఊహాజనితంగా చెబుతున్నాను. తీర్మానం చేస్తే, అతను వెనుకకు వెళ్లిపోతాడా? అసెంబ్లీకి ఆ పరిధి ఉందా? ఆ దేశాధినేతలు ఇక్కడికి వచ్చినప్పుడు చాలామందికి భిన్నమైన అభిప్రాయాలున్నాయి. అలాగే బుష్ రాకపట్ల కొంతమందికి వ్యతిరేకమైన భావన ఉండవచ్చు. నామనవి ఏమిటంటే శాసనసభలో చర్చించడానికి ఆస్కారం లేనటువంటి విషయాన్ని మనం చర్చ చేస్తే ఉపయోగం ఏమి ఉంటుంది ? అది వేరే రూపంలో చర్చించుకుందాము. మీరు చెప్పింది కాని విజయరామారావుగారు భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, పెద్ద పెద్ద పరిశ్రమలకు ఇస్తున్నారని, అది చర్చించదగిన అంశము. వేరే ఫార్మ్‌లో రండి స్పీకర్‌గారి అనుమతితో బిఏసిలో కూర్చున్నప్పుడు భూముల అలాట్‌మెంట్ మీద డిస్కస్ చేద్దాము. మాకు అభ్యంతరం లేదు......

/అంతరాయం/

కొమిరెడ్డి రాములు ప్రస్తావించిన విషయం, కిషన్‌రెడ్డిగారు ప్రస్తావించిన విషయం గురించి నా మనవి ఏదో ఒక ఫార్మ్‌లో మనకు ఉన్న వ్యవధిలో డిస్కస్ చేయడానికి మనందరం అంగీకరించి ప్రోగ్రామ్ తయారు చేసి దానికి స్టిక్ ఆన్ అయి ఉంటే ఎన్ని సమస్యలైనా చర్చించడానికి అవకాశం ఉంటుంది. దయచేసి ఈ కార్యక్రమాన్ని ఇంతటితో ఆపివేసి మనం లెటజ్ గోటు బిజినెస్.

/అంతరాయం/

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ప్రధానమంత్రి వెళ్లి బుష్‌ను రిసివ్ చేసుకున్నారు. ప్రోటోకాల్ పాటించలేదు.

MR.SPEAKER: Rules and practices of this House do not permit. మీకు మీ రిజర్వేషన్స్, మీ అభిప్రాయాలున్నాయి.

/సిపిఎమ్, సిపిఐ, ఎమ్ఐఎమ్ పార్టీల సభ్యులు బుష్ గో బ్యాక్ అనే ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలుగుచేయసాగారు./

MR.SPEAKER: They will not go on record. వారు చెప్పింది ఏమిటి? మీరు లేవనెత్తిన అంశాలకు పర్మిషన్ రాదు. రూల్స్ డు నాట్ పర్మిట్. ఆ అంశంపై చర్చ గురించి చెప్పాలి. రూల్సు, ప్రొసిజర్స్, ప్రాక్టీసెస్ ఏవీ కూడా పర్మిట్ చేయవు. మీరు సీనియర్ శాసనసభ్యులు. You please resume your seats.

శ్రీ నోముల నర్సింహయ్య: వాయిలేషన్ ఆఫ్ ప్రోటోకాల్ అది. ఆత్మాభిమానం పోతుంది. ఐదు నిమిషాలు టైమ్ ఇవ్వండి.........

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా.........

డా.జి. విజయరామారావు: అధ్యక్షా, తెలంగాణా భూములు అన్యాక్రాంతం అయిపోతున్నాయి.

MR.SPEAKER: I am making it very very clear. The Finance Minister has also made it very clear that the rules do not permit. Whenever the Finance Minister rises, he will rise only to assist the Chair. సంప్రదాయాలు, రూల్సు ఉన్నాయి. ఈ సబ్జక్టుపై చర్చించడానికి కాదు. మీ అభిప్రాయాలు మీకున్నాయి. నర్సింహయ్యగారు, చాడా వెంకటరెడ్డిగారు, అక్బర్, కిషన్‌రెడ్డిగారు, విజయ రామారావుగారు , కొమిరెడ్డి రాములుగారు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. వాటిని డిజెలౌ చేస్తూ I have made it clear. మీకు మైకు రాదు. ఈ అంశం క్లోజ్ అయింది. Rules very very clear. చాలా స్పష్టంగా ఉంది. ఇదంతా మీకు తెలియంది కాదు. చదివి మిమ్ములను అవమానపరిచే అవసరం లేదు. మీకు అన్నీ తెలుసు. మీ ఆవేదన మీరు వ్యక్తం చేశారు. అడ్జర్న్‌మెంట్ మోషన్సు డిజెలౌ అయ్యాయి. Regarding violation of protocol procedure, You please give a separate notice, I will examine it.

(Interruptions)

The House is adjourned for ten minutes. You are all requested to meet me in my chambers.

(The House then adjourned at 8.48 a.m. for ten minutes.)

(విరామనంతరం సభ తిరిగి ఉ.9 గం.13 ని.లకు ప్రారంభమయింది. అధ్యక్ష స్థానంలో గౌరవ సభాపతి ఉన్నారు)

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నంబర్ ...

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, ఒక చిన్న అప్పీల్. నిన్ననే బడ్జెట్‌కు సంబంధించి చర్చ పూర్తయింది. ఈరోజు నుండి అన్ని శాఖలకు సంబంధించిన డిమాండ్స్ మీద చర్చ, ప్రజలకు సంబంధించిన అవసరాలకు దర్పణం పట్టే విధంగా చర్చలు జరగబోతున్నాయి. అయితే దురదృష్టవశాత్తు అలా జరగడం లేదనుకోండి. ప్రధాన ప్రతిపక్షాన్ని రెండు రోజులపాటు సభ నుండి బయటకు పంపించే పరిస్థితి నిన్న ఏర్పడింది. ఇప్పుడైనా సరే తమరి ద్వారా ప్రభుత్వాన్ని రిక్వెస్టు చేసేదేమిటంటే, డిమాండ్స్ మీద చర్చ మొదలయ్యే సమయంలో ప్రధాన ప్రతిపక్షం లేకుండా మనం ఈ కార్యక్రమాన్ని చేసుకోవడం కొంత వెలితిగా ఉంటుంది, అప్రజాస్వామికంగా ఉంటుందనదే నా భావన. కాబట్టి సస్పెన్స్ ఎత్తివేస్తే బాగుంటుంది. మీ ద్వారా ప్రభుత్వానికి అప్పీల్ చేస్తున్నాను. ఆ రకంగా గతంలో ఎత్తివేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. దాని గురించి ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : సార్, తమరి అనుమతితో మనవి చేస్తున్నాను ప్రధాన ప్రతిపక్షమే కాదు, సభలో ఏ ఒక్కరిని కూడా బయట పెట్టి, సభా కార్యకలాపాలు నిర్వహించుకోవాలనే తలంపు ఈ ప్రభుత్వానికి ఏ కోశాన లేదు. కాని అనివార్యమవుతోంది. విశాఖ 1వ నియోజక వర్గ ఉప ఎన్నిక రద్దు అయి, తిరిగి ఈ నెల 25వ తేదీన జరగబోతుందని తమరి ద్వారా నిన్ననే వారికి మనవి చేశాను. నిబంధనల ప్రకారం బడ్జెట్ మీద చర్చ ముగిసిన తరువాత మీరు ఎప్పుడంటే అప్పుడు అన్ని వివరాలు మాట్లాడుకుందామని చెప్పాను. ప్రభుత్వం ఏదైనా వద్దని అంటే వారు దానిని తప్పు పట్టవచ్చు. నిరశన గాని మరొకటి గాని మరొకటి గాని చేయవచ్చు. చర్చకు అంగీకరిస్తున్నామని చెప్పినప్పటికీ, సభా కార్యకలాపాలకు అడ్డు తగులుతుంటే సభ ఎట్లా నడుస్తుంది? భారమైన హృదయంతోనే మూవ్ చేస్తున్నాని చెప్పాను. మాకు ఇష్టం లేదు, సంతోషం లేదు, కాని తప్పనిసరి పరిస్థితుల్లో సభను సక్రమంగా నిర్వహించుకోవడానికే సస్పెన్షన్ తీర్మానం మూవే చేయవలసి వస్తోందని చెప్పాను. రికార్డుల్లో కూడా

ఉంది అధ్యక్షా.   మిత్రులు నర్సింహయ్య, వెంకటరెడ్డి, అక్బరుద్దీన్, కిషన్‌రెడ్డిగారు కూడా కూర్చొని మాట్లాడుకున్నప్పుడు సార్, వారిని కూడా పిలుద్దామని అన్నారు.   అందువల్ల తమరి అనుమతితో వారి సస్పెన్షన్‌ను రివోక్ చేయమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మోషన్ మూవ్ చేయండి.

SRI K. ROSAIAH: Mr. Speaker, Sir, under the proviso of sub-rule 2 of rule 300 of Rules of Procedures of Andhra Pradesh Legislative Assembly, I beg to move:

"That the suspension of 31 TDP Members be revoked"

MR.SPEAKER: Motion moved. The question is:

"That the suspension of 31 TDP Members be revoked"

(Pause)

Motion was adopted and the suspension was revoked.

The Secretary of the Legislature Secretary is directed to convey the message of revoking the suspension, to the concerned.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ) : మీరు రివోక్ చేశారు సంతోషము.  అయితే విశాఖపట్టణం ఎన్నికల గురించి సభలో చర్చ జరగాలి.

MR.SPEAKER: I will fix up the time.

ఉ.9.20

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## కండ్ర కులస్థులను షెడ్యూల్డు కులాల జాబితాలో చేర్చుట

ప్రశ్న నెం. 101(4424)

శ్రీ నరేష్ కుమార్ అగర్వాల్ (ఇచ్ఛాపురం) – గౌ. సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) ఒరిస్సా రాష్ట్రంలో మాదిరిగా షెడ్యూలు కులాల జాబితాలో శ్రీకాకుళం జిల్లాలోని కాండ్ర కులాన్ని చేర్చే ప్రతిపాదన ఏదైనా ఉందా?

(ఆ) అయితే, షెడ్యూలు కులాల జాబితాలో ఆ కులాన్ని ఎప్పుడు చేరుస్తారు?

**సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి(శ్రీ డి.ఎస్.రెడ్యా నాయక్):**

(అ)లేదండీ

(ఆ)ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ నరేష్ కుమార్ అగర్వాల్ : అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో ఇచ్ఛాపురం, టెక్కలి, హరిశ్చంద్రపురం మరియు శ్రీకాకుళం నియోజకవర్గాల్లో కుంటల్లో, చెరువుల్లో నదుల్లో చేపల వేట చేసుకుని జీవించే కండ్ర జాతి ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా వెనుకబడిన వారు. అధ్యక్షా, ఈ జాతి వారి ప్రధాన భాష ఒరియా. కొన్ని శతాబ్దాలకు ముందు ఒరిస్సా ప్రాంతం నుండి ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాకు వలస వచ్చారు. ప్రస్తుతం ఈ జాతి వారు ఒరిస్సాలో ఎస్సీలుగా గుర్తించబడి, ఆ రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు.

అధ్యక్షా, ఒరిస్సా ప్రభుత్వం వారు జి.ఓ. నంబరు 19లో ప్రచురించిన ప్రకటన నెంబరు ఎస్.ఆర్.ఓ.385, తేది 10-8-1950 ద్వారా ఈ కండ్ర జాతి వారిని ఎస్సీలుగా గుర్తిస్తూ ప్రకటించింది. ఒరిస్సాలోని గోపాల్‌పూర్ నియోజకవర్గమును కండ్ర జాతికి చెందిన వారికి రిజర్వు చేశారు. ఇక్కడ నుండి కండ్ర జాతికి చెందిన వారు ఎంఎల్ఏలుగా ఎన్నికయ్యారు. ఈ నియోజకవర్గం నుండి ఎన్నికైన ఎం.ఎల్.ఏ.లలో ఇద్దరు ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని ఈదుపురం గ్రామానికి చెందిన వారితో దగ్గరి బంధుత్వం కూడా ఉంది. ప్రస్తుతం ఆ నియోజకవర్గం ఎం.ఎల్.ఏ. ఈదుపురం గ్రామానికి చెందిన వారి ఆడపడుచు బిడ్డ అని తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ప్రశ్న అడగండి.

శ్రీ నరేష్ కుమార్ అగర్వాల్ : అధ్యక్షా, వీరి యొక్క జనన, వివాహ, మరణ సమయమున అనుసరిస్తున్న విధానాలు, సామాజిక, సాంస్కృతిక అనుసరణలు హిందూ ధర్మాలకు భిన్నంగా ఉండటం గమనించగలము. వీరికి వేర్వేరు గోత్రాలుండవు. ఒకే గోత్రంగా ఉంటారు. పేరు చివర బెహర, బెహరాణి అని ఉంటుంది. బిడ్డలకు పేర్లు పెట్టునప్పుడు ముందుగా రాతికి నామకరణము చేసి, అదే పేరును బిడ్డకు పెడతారు. వివాహ సమయంలో మంగళ సూత్రం, జీలకర్ర, బెల్లం ఆచారాలు ఉండవు. వితంతు వివాహాలు, బహుభార్యత్వం నిషేధం కాదు. వివాహాలు సామూహికంగా చేస్తారు. జనన, వివాహ మరణ సమయంలో మద్యాన్ని మాత్రం మర్యాదగా వ్యవహరిస్తారు. ఒరిస్సా ప్రాంతంలోని కండ్ర వారితో పూర్తిగా వివాహ సంబంధాలు కలిగి ఉన్నారు. దీనికి సంబంధించి గౌ.ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు నగరబాటకు వచ్చినప్పుడు కండ్రా కమ్యూనిటీ వారు ఒక వినతిపత్రం సమర్పిస్తే, టెక్కలి ఎంఆర్ఓ ద్వారా పరిశీలన చేయించి, శ్రీకాకుళం జిల్లా కలెక్టరు ఒక నివేదికను తెప్పించుకున్నారు. దానిని ప్రభుత్వం ఇక్కడకు తెప్పించుకున్నది. కండ్ర జాతివారితోపాటు కొన్ని గిరిజన జాతులను ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్.నంబరు 98, 22-1-1964 విడుదల చేసింది. చేపల వేట మినహా మరొక వృత్తి వ్యాపారాలు తెలియని వారు. కాబట్టి ఒరిస్సా రాష్ట్రంలో మాదిరిగా మన రాష్ట్రంలో కూడా కండ్ర జాతి వారిని ఎస్సీ జాబితాలో చేర్చేందుకు వీలుగా రాష్ట్రపతిగారికి నివేదించవలసిందిగా కోరుతున్నాను. దయచేసి గౌ.మంత్రిగారు ఈ విషయాన్ని సానుభూతితో పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ : అధ్యక్షా, ప్రస్తుతం కండ్ర ఉప కులము వెనుకబడిన తరగతుల జాబితాలో గ్రూప్ డి క్రింద చేర్చబడింది. అనంతరామ కమీషన్ నివేదిక ప్రకారం ఈ ఉప కులము శ్రీకాకుళం జిల్లాలో ఉంది. వీరి ప్రధాన వృతి చేపలను పట్టడం అని తెలుస్తోంది. ఈ కులపు జనాభా సుమారు పది వేలు ఉంటుంది. వీరు ప్రస్తుతం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా లబ్ది పొందుతున్నారు. వీరి ఎడల అంటరాని తనం పాటిస్తున్నట్లుగా దాఖలాలు లేవు. ఎస్సీ జాబితాలో భారత రాష్ట్రపతి ఆమోదం తెల్పిన 59 కులాలు మాత్రమే ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నాయి. ఈ జాబితాలో మార్పులు చేర్పులు చేయాలన్నా, కండ్ర కులము గాని, మరో కులాన్ని గాని ఎస్సీ జాబితాలో చేర్చాలంటే, దానికి కొన్ని గైడ్‌లైన్స్ ఉంటాయి. సాంఘికంగా, ఆర్థికంగా, వారు వెనుకబడి ఉండాలి. వారి పట్ల అంటరానితనం పాటిస్తున్నట్లుగా ఆధారాలు ఉండాలి. ఇతర కులాల వారు భోజన విషయంలో గాని, నీళ్లు చేదుకునే విషయంలో కాని ఈ కులం పట్ల వివక్షత చూపుతున్నట్లుగా ఆధారాలుండాలి. అదే విధంగా

దేవాలయ ప్రవేశాన్ని అడ్డుకుంటున్నట్లుగా ఆధారాలుండాలి. ఇవన్నీ కనుక ఉంటే, వాటిని ఒక పరిశోధన సంస్థ ద్వారా పరిశోధింప చేసి, ఎగ్జామిన్ చేయించి, ఆ తరువాత రాష్ట్ర ప్రభుత్వం నిజంగా వీరిని ఎస్సీ జాబితాలో చేర్చాలని భావిస్తే, అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి పంపించవలసిన అవసరం ఉంటుంది. సదరు ప్రతిపాదన భారత ప్రభుత్వపు రిజిస్ట్రార్ జనరల్ కూడా ఆమోదం పొందవలసి ఉంటుంది. అదే విధంగా ఎస్.సి. జాతీయ కమీషన్ వారు ఆ ప్రతిపాదనను ఆమోదించాలి. కేంద్ర ప్రభుత్వ సాంఘిక న్యాయ మంత్రిత్వ శాఖ కేంద్ర క్యాబినెట్‌కు పంపి, దాని ఆమోదం కూడా పొందవలసి ఉంటుంది. కేంద్ర క్యాబినెట్ ఆమోదం పొందిన తరువాత పార్లమెంట్ ఆమోదం పొందాలి. ఈ విధంగా పార్లమెంట్ ఆమోదం పొందిన తరువాతనే........

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు తిరిగి సభలోకి వచ్చారు )

ఏ కులాన్ని అయినా ఎస్సీ జాబితాలో చేర్చడానికి అవకాశం ఉంటుంది. అయితే ఇప్పుడు చెప్పిన ఆధారాలేవి కండ్ర కులానికి సంబంధించి లేవు కాబట్టి, ఎస్సీ జాబితాలో చేర్చడం చాలా కష్టం. మనకు స్వరాజ్యం వచ్చినప్పటి నుండి మన రాష్ట్రంలో 59 ఎస్సీ కులాలు మాత్రమే ఉన్నాయి. ఇంతవరకు ఏ ఒక్క ఇతర కులాన్ని ఎస్సీ జాబితాలో చేర్చిన దాఖలాలు లేవు. అయితే కండ్ర కులస్థుల్ని ఒరిస్సా రాష్ట్రంలో ఎస్సీలుగా చేర్చారని అన్నారు. ఇక్కడ అలా చేర్చే అవకాశం లేదు. బంజర జాతిని ఆంధ్రరాష్ట్రంలో ఎస్టీలుగా, కర్ణాటకలో ఎస్సీలుగా గుర్తిస్తున్నారు. కర్ణాటకలో ఎస్సీలని ఇక్కడ ఎస్సీలుగా చేయడానికి వీల్లేదు. అయితే కండ్ర కులస్థులు చేపలు పట్టి జీవిస్తుంటారు కాబట్టి వారికి వలలు కాని, ఇతరత్రా ఆర్థిక సహాయం చేస్తే బాగుంటుందని చెప్పారు. అదే విధంగా సునామీ వల్ల వారికి బాగా నష్టం జరిగిందని చెప్పారు. దానికి సంబంధించి మత్స్యశాఖ మంత్రిగారికి వారు రిప్రజెంట్ చేస్తే ఏమైనా న్యాయం చేయడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ నరేష్ కుమార్ అగర్వాల్ : సార్, మంత్రిగారు చెప్పిన స్టేట్‌మెంట్‌తో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. అయితే కండ్ర కులాన్ని ఎస్సీ జాబితాలో చేర్చడానికి వీలుగా ఉత్తరప్రత్యుత్తరాలు జరపమని కోరుతున్నాను. ప్రస్తుతం బి.సి.లుగా ఉన్న ఈ కులం వారికి బి.సి. కార్పొరేషన్ నుండి ఏదైనా ఋణ సదుపాయాన్ని తాత్కాలికంగా ఇచ్చి ఆదుకోవాలని నేను వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. దీనికి సంబంధించి నేను ఇప్పుడు తమరికి జి.ఓ. పంపించాను. ఆ జి.ఓ.ను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించి వీలైనంతవరకు సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ.గోవింద నాయక్ (ఖానాపూర్) : స్పీకర్ సార్, ఆంధ్రప్రదేశ్‌లోనే వెలమ, రెడ్డి కులస్థులు, ఇంకా ఇతర కులస్థులు తెలుగులో మాట్లాడుతారు. కర్ణాటకలో కన్నడంలోనూ, తమిళనాడులో తమిళంలోనూ, మహారాష్ట్రలో మరాఠీలోనూ మాట్లాడుతారు. కాని భారతదేశమంతటా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఒకే భాషను మాట్లాడేవారు లంబాడీ కమ్యూనిటీ వారు. ఇప్పుడే మంత్రిగారు చెప్పారు-- ఆంధ్రప్రదేశ్‌లో లంబాడీలు ఎస్టీలు, కర్ణాటకలో ఎస్టీలు, మహారాష్ట్రలో బి.సి.లుగా పరిగణించబడుతున్నారు. అయితే ఏ రాష్ట్రంలో ఉన్న లంబాడీలు అయినా పెళ్లిళ్ల కాని, ఇతర ఆచార వ్యవహారాలు కాని అన్నీ ఒకే పద్ధతిలో చేసుకుంటారు. ఒకే భాష మాట్లాడుతారు. (ఇక్కడ గౌ.సభ్యులు లంబాడ భాషలో మాట్లాడారు ) కాబట్టి వివిధ రాష్ట్రాల్లో వివిధ కులాలుగా లంబాడీలను గుర్తించకుండా, భారతదేశమంతటా లంబాడీలను ఎస్టీలుగానే గుర్తించే విధంగా మార్పు తీసుకుని రావడానికి ఏమైనా ప్రయత్నం చేస్తారా?

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ : అధ్యక్షా, గౌ.సభ్యులు గోవిందనాయక్‌గారు చెప్పారు. లంబాడ, బంజర, సుగాలీలు వీరంతా భారతదేశమంతటా ఒకే భాష మాట్లాడుతారు. ఆచార వ్యవహారాలు ఒక్కటే, సంప్రదాయం ఒక్కటే. పెళ్లిళ్ల కూడా ఒకే తీరుగా జరుగుతాయి, కాబట్టి భారతదేశమంతటా లంబాడీలను ఎస్టీలుగా ఎందుకు గుర్తించరు అని వారి ప్రశ్న. నేను ఒకటే వారికి మనవి చేస్తున్నా-ఆ ప్రశ్నను ఇక్కడ ప్రస్తావిస్తే, నేను చేసేది కాదు, రాష్ట్ర ప్రభుత్వం చేసేది కాదు. వారి పార్టీకే చెందిన చంద్రశేఖర్‌రావు, నరేంద్రలు కేంద్రంలో మంత్రులుగా ఉన్నారు. ఈ ప్రశ్నను వారికి చెప్పి భారత ప్రభుత్వంతో మాట్లాడి, కేంద్రం

మీద ఒత్తిడి తీసుకుని వచ్చి, భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసించే లంబాడ, బంజరు కులస్థులందర్నీ ఎస్టీ జాబితాలో చేర్చే ప్రయత్నం చేస్తే బాగుంటుంది. (ఇక్కడ గౌ.మంత్రిగారు లంబాడ భాషలో మాట్లాడారు)
ఉ. 9.30

డా.జి. విజయరామా రావు: కేంద్ర మంత్రులిద్దరూ ఏ నిర్ణయం తీసుకుంటే అది అవుతుందా?

మిస్టర్ స్పీకర్: ఆ సబ్జెక్ట్ సెంట్రల్ గవర్నమెంట్‌ది, అక్కడ రిప్రజెంట్ చేయమని మంత్రి గారు చెప్పారు.

## ఎస్.సి. కార్పొరేషను నిధులను ఎ.సి.డి.పి.కి మళ్లించుట

ప్రశ్న నెం. 102(5347)

సర్వశ్రీ/శ్రీమతి జి.ఎస్.ఎస్. శివాజి (సోంపేట), బి.సి. గోవిందప్ప (కళ్యాణదుర్గం), ఎ. శ్రీదేవి (ఆసిఫాబాద్), పి. సుజాత (ఆచంట) – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. ఎస్.సి కార్పొరేషన్‌ను ప్రత్యేక అంశ ప్రణాళిక, గిరిజన ఉప ప్రణాళికకు సంబంధించిన నిధులను సంబంధిత వర్ణాల సంక్షేమం కోసం ఖర్చు చేయాల్సి ఉన్న విషయం వాస్తవమేనా?
ఆ. అయితే, ఎ.సి.డి.పికి ఆ నిధులు కేటాయించటాడికి కారణాలేమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్)**

అ. అవునండీ.
ఆ. లేదండీ. ఎస్.సి కార్పొరేషన్ ప్రత్యేక అంశ ప్రణాళిక, గిరిజన ఉప ప్రణాళికకు సంబంధించిన నిధులను శాసనసభ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమం (ఎసిడిపి) కొరకు కేటాయించలేదు.

శ్రీ బి.సి. గోవిందప్ప: అధ్యక్షా, మంత్రి గారు మొన్న ఒక రకంగా చెప్పారు. ఈ రోజు ఒక రకంగా చెబుతున్నారు. ఇది ఎంతవరకు నిజం? గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న రెడ్యా నాయక్ గారు తమ సమాధానంలో మొదట లేదన్నారు తరువాత ఇచ్చామంటున్నారు. ఎస్.సి, ఎస్.టిలకు స్పెషల్ కాంపొనెంట్ క్రింద నిధులిచ్చి దానిని ఏ.సి.డి.పికి ట్రాన్స్‌ఫర్ చేయడం ఎంత వరకు సమంజసం? ఈ ప్రభుత్వానికి ఎస్.సి, ఎస్.టిల పై బాధ్యత ఉందా? ఇందిరా గాంధి గారు గరీబి హఠావో కార్యక్రమం ద్వారా చాలా అభివృద్ధి చేసారని చెబుతున్నారు. ఇక్కడ చూస్తే ఈ రకంగా చెప్పడం ఎంతవరకు సబబు? ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా? ఈ రకంగా మార్పు చేయడం, సభను తప్పుదోవ పట్టించడం కాదా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, డాక్టర్ రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. ఎస్.సి, ఎస్.టిలను సాంఘికంగా, ఆర్థికంగా రాజకీయంగా అన్ని విధాలుగా వారిని అభివృద్ధి చేయాలనే పట్టుదలతో ఈ ప్రభుత్వం పనిచేస్తుంది. అందుకోసం ఈ సంవత్సరం బడ్జెట్‌లో 1553 కోట్ల రూపాయలు కేటాయించాము. వారు దిగిపోయే సంవత్సరం కంటే, సుమారు రెండింతలు ఎక్కువ కేటాయించాము. ఇంత కంటే చిత్తశుద్ధి ఉందా అని అడుగుతున్నాను. చాలా సీనియర్ సభ్యులున్నారు. ఎస్.సి కార్పొరేషన్‌కు, ప్రత్యేక అంశ ప్రణాళికలకు సంబంధించిన డబ్బు గాని ఎ.సి.డి.పికి డైవర్ట్ చెయ్యలేదు. ఇది వాస్తవం. మనకు ప్లానింగ్ కమీషన్ వారు గైడ్‌లైన్స్ ఇచ్చారు. ప్రతి ప్లాన్ బడ్జెట్‌లో, ఆ ప్లాన్‌లో ఏ శాఖకు సంబంధించి గాని, ఎస్.సికు సంబంధించి ఎస్.సి.పి డబ్బు గాని, ట్రైబల్ సబ్ ప్లాన్ కాని, పర్సెంటేజ్ ప్రకారం ఉన్నటువంటి ఆ ప్లాన్ డబ్బును, ఎస్.సి.పి

అయితే 789 హెడ్ ఆఫ్ అకౌంట్‌లో జమ చెయ్యాలి. ఆ పర్సెంటేజ్ ప్రకారం మినహాయించి, జమ చెయ్యాలి. టి.ఎస్.పి అయితే 796 హైడ్ ఆఫ్ అకౌంట్‌లో జమ చెయ్యాలి. ఆ హెడ్ ఆఫ్ అకౌంట్‌లో పెట్టి వాళ్లకు సంబంధించిన పనుల కోసం ఖర్చు పెట్టాలని నిబంధన. దానికి అనుగుణంగానే శాసనసభ్యుల నియోజక వర్గ అభివృద్ధికి యాభై లక్షల చొప్పున కేటాయించడం జరిగింది. టోటల్ ఏ.సి.డి.పి బాపతు డబ్బు 147.5 కోట్ల రూపాయలు. అందులో 16.2 శాతం 2001 జనాభా లెక్కల ప్రకారం 2005-06 లో టి.ఎస్.పి 6.6. పర్సెంటేజ్ ప్రకారం 789 హెడ్ అఫ్ అకౌంట్‌లో ఎస్.సి.పి, 796 హెడ్ అఫ్ అకౌంట్ లో టి.ఎస్.పిచ, 147.50 కోట్ల రూపాయలు ఆ హెడ్ అఫ్ అకౌంట్‌లో జమ అవుతాయి. మళ్లీ ఆ అకౌంటును తీసి ఏ.సి.డి.పి క్రింద ఇచ్చాము. వేరే ఏ శాఖ నుండి, వేరే జమ అయినటువంటి డబ్బునుండి తీసి ఇవ్వలేదు.

శ్రీ బి.సి. గోవిందప్ప: ఒకసారి మంత్రి గారు సమాధానమిస్తూ ఎస్.సి, ఎస్.టిలకు ఖర్చు పెట్టాలని, వారికి ఇయర్‌మార్క్ చేయు నిమిత్తం జి.ఒ ఇష్యూ చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. తీరా చూస్తే లేదని అంటున్నారు. జి.ఒ.నెం. 26, ఆ గైడ్‌లైన్స్ క్లియర్‌గా ఉన్నాయి. ఇయర్‌మార్క్ చేస్తామని మంత్రి గారు చెప్పారు. సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఎస్.సి, ఎస్.టిలకు రావలసిన నిధులకు గంటికొట్టి ఎ.సి.డి.పికి మళ్లించడం ఎంతవరకు సబబు? గజం ప్లాటు లక్షా నలభై రూపాయలకు ప్రభుత్వం వేలం వేస్తుంది, బ్రహ్మాండంగా నిధులున్నాయి. శిల్పా మోహన్ రెడ్డి గారికి ఒక గజం స్థలం పది వేల రూపాయలకు ఇచ్చారు. ఆ విధంగా చాలా భూమి ఇవ్వడం జరిగింది. ఎస్.సి, ఎస్.టి నిధులను డైవర్ట్ చేసారు? మంత్రి గారు పక్షపాత వైఖరిని వ్యవహరిస్తున్నారు. ఎస్.సి, ఎస్.టి మంత్రిని అని మంత్రి గారు చెప్పుకుంటున్నారు.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, నేను గతంలో ఈ వేదిక మీద చెప్పాను. ఎస్.సి కార్పొరేషన్‌కి కేటాయించిన డబ్బును డైవర్ట్ చెయ్యలేదు. ఇప్పుడు కూడా నేను అదే చెబుతున్నాను. సభను తప్పుదోవ పట్టించే అవసరం మాకు లేదు. అటువంటి దుస్థితి కూడా నాకు పట్టలేదు. వారే సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. వారు అర్థం చేసుకోకపోతే నేను ఏమి చెయ్యలేదు. దయచేసి వారు అర్థం చేసుకోవాలి. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ప్లాన్‌లో 147.50 కోట్ల రూపాయలు ఎ.సి.డి.పికి కేటాయించింది. ఎస్.సిలకు 16.2 పర్సెంట్, ఎస్.టిలకు 6.6. పర్సెంట్ 2001 జనాభా లెక్కల ప్రకారం అందులో నుండి ఇవ్వవలసిన అవసరం ఉంది. ఏ శాఖ డబ్బు అయినా కూడా ప్లాన్‌లో కేటాయించినప్పుడు వారి పర్సెంటేజ్ ప్రకారంగా, ఎస్.సి.పి హెడ్ ఆఫ్ అకౌంట్ 789లో జమ కావాలి, టి.ఎస్.పిది హెడ్ అఫ్ అకౌంట్ 796 జమ కావాలి. జమ అయిన తరువాత ఆ ప్లాన్ డబ్బు మళ్లీ ఎస్.సిలకు ఖర్చుపెట్టాలని గౌరవసభ్యులందరికీ తెలుసు. ఈ రేషియో ప్రకారం ఇవ్వండని జిల్లా కలెక్టర్లకు చెప్పాము. అందులో టేబుల్ ప్రకారం ఇచ్చి ఉంది. దయచేసి గౌరవసభ్యులు అర్థం చేసుకోవాలి.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నెం...

ఉ. 9.40

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మినిస్టరు గారు చాలా క్లియర్‌గా చెప్పారు. డైవర్ట్ కాలేదని స్పెసిఫిక్‌గా చెప్పారు. హెడ్ అఫ్ అకౌంట్ ఉంది. దాంట్లో టేకప్ చేసారని అన్నారు. If you want to give a notice, you can give.

డా.ఎన్. జనార్ధన రెడ్డి: సార్ ప్రొటెస్ట్ చేస్తాము.

MR. SPEAKER: The matter is very clear. ACDP ఫండ్స్‌కి డైవర్ట్ కాలేదని చెప్పారు. ఎంత అమౌంట్ ఏ విధంగా డిపాజిట్ అయ్యిందో కూడా చెప్పారు.

డా.ఎన్. జనార్థన రెడ్డి: రెండు జి.ఒలు ఉన్నాయి సార్.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు ఇంకా ఏమైనా ఉందా?

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: ఏమి లేదు సార్.

మిస్టర్ స్పీకర్: గవర్నమెంట్ క్లియర్‌గా చెప్పింది. దీంట్లో డీవియేషన్ లేదని వారు చెప్పారు. 9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీస్. గోవిందప్ప గారు! మినిస్టరు గారు క్లియర్‌గా చెప్పారు. ఇంకా ఏముందో క్లియర్‌గా చెప్పండి.

శ్రీ బి.సి. గోవిందప్ప: అధ్యక్షా, జి.ఒ. 26 క్లియర్‌గా ఉంది. ఎందుకు మంత్రి గారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారో అర్థం కావడం లేదు. జిల్లాల వారీగా జి.ఒలో క్లియర్‌గా ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్: ఆ సమాచారాన్ని పంపించండి.

శ్రీ బి.సి. గోవిందప్ప: జిల్లాల వారీగా ఏ హెడ్ క్రింద ఎస్.సి, ఎస్.టిలకు ఎంతెంత నిధులిచ్చారో క్లియర్‌గా ఉంది.

మిస్టర్ స్పీకర్: ఆ సమాచారాన్ని పంపించండి.

శ్రీ బి.సి. గోవిందప్ప : మంత్రి గారు ఎందుకు దాస్తున్నారు? జి.ఒ.ఎం.ఎస్.నెం. 26లో క్లియర్‌గా ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారు, ఇంకా ఏమైనా చెబుతారా?

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, ఎస్.సి కార్పొరేషన్‌కి కేటాయించిన డబ్బును డైవర్ట్ చెయ్యలేదు. ఇప్పుడు కూడా నేను అదే చెబుతున్నాను. సభను తప్పుదోవ పట్టించే అవసరం మాకు లేదు. అటువంటి దుస్థితి కూడా నాకు పట్టలేదు. వారు అర్థం చేసుకోకపోతే నేను ఏమి చెయ్యలేదు. దయచేసి వారు అర్థం చేసుకోవాలి. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ప్లాన్‌లో 147.50 కోట్ల రూపాయలు ఎ.సి.డి.పికి కేటాయించింది. అందులో ఎస్.సిలకు 16.2 పర్సెంట్, ఎస్.టిలకు 6.6. పర్సెంట్ 2001 జనాభా లెక్కల ప్రకారం అందులో నుండి ఇవ్వవలసిన అవసరం ఉంది. ఏ శాఖ డబ్బు అయినా కూడా ప్లాన్‌లో కేటాయించినప్పుడు వారి పర్సెంటేజ్ ప్రకారంగా హెడ్ ఆఫ్ అకౌంట్ ఎస్.సి.పి 789లో జమ కావాలి, టి.ఎస్.పి హెడ్ అఫ్ అకౌంట్ 796, అందులో వారిది జమ కావాలి. జమ అయిన తరువాత ఆ ప్లాన్ డబ్బు ఆ పనులకు ఖర్చుపెట్టాలని గౌరవసభ్యులందరికీ తెలుసు. వివిధ జిల్లాకలెక్టర్లకు ఈ రేషియో ప్రకారం ఇవ్వండని చెప్పాము. అందులో టేబుల్ ప్రకారం ఇచ్చి ఉంది. దయచేసి గౌరవసభ్యులు అర్థం చేసుకోవాలి.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: డైవర్ట్ కాలేదని చెప్పారు కదా! జనార్థన రెడ్డి గారు! సభలో ప్రభుత్వం సమాధానం చెప్పింది. అది గవర్నమెంట్ వర్షన్. అది తప్పుడు సమాచారం, కరెక్ట్ కాదు అంటే నేనేమి చెయ్యలేను. ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, వారు సమాధానం చెప్పారు. మీ దగ్గరున్న ఇన్‌ఫర్మేషన్‌ను పాస్ చెయ్యండి. Now, the issue is closed.

## మండల అధికారులకు నివాస గృహ సముదాయాలు

ప్రశ్న నెం.103(4774)

Sri S. Sailajanath (Siganamala) - Will the Minister for Revenue, Relief, Rehabilitation be pleased to state:

a) Whether it has been brought to the notice of the Government that Mandal Officers are not residing at Mandal Head-quarters.
b) Whether the Government is contemplating to plan housing complexes for the residence of Mandal Officers; and
c) If so, the details thereof?

**MINISTER FOR REVENUE (SRI DHARMANA PRASADA RAO):**

a) No Sir.
b) No Sir.
c) Does not arise.

(తెలుగదేశం పార్టీ సభ్యుల నుండి తిరిగి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఇది క్వశ్చన్ అవర్. Kindly co-operate with the chair. మనకు డిమాండ్స్ ఉన్నాయి. అప్పుడు మీరు మాట్లాడండి. The matter is closed now. No more on this.

డా. ఎస్. శైలజానాథ్: అధ్యక్షా, అధ్యక్షా,

(తెలుగదేశం పార్టీ సభ్యుల నుండి తిరిగి అంతరాయం)

MR. SPEAKER : I am very sorry.

(తెలుగదేశం పార్టీ సభ్యుల నుండి తిరిగి అంతరాయం)

గవర్నమెంట్ వర్షన్ చెప్పింది. మీరు నిరసన తెలియజేసి కూర్చోండి.

డా.ఎన్. జనార్ధన రెడ్డి (నాగర్‌కర్నూలు): అధ్యక్షా, ఎస్.సి కార్పొరేషను ప్రత్యేక అంశ ప్రణాళిక, గిరిజన ఉప ప్రణాళికకు సంబంధించిన నిధులను ఎ.సి.డి.పి క్రింద మళ్లించారు, జి.ఒ కూడా ఉంది. సభను తప్పుదోవ పట్టించే విధంగా చేస్తున్నారు. అవాస్తవాలను తీసుకొస్తున్నారు. ఈ ఆర్డర్‌ను ఒకసారి చదివి వినిపిస్తాను.

మిస్టర్ స్పీకర్: జనార్ధన రెడ్డి గారు! మీరు నిరసన తెలపండి.

డా.ఎన్. జనార్ధన రెడ్డి: ఎక్కడైనా ఎస్.సి, ఎస్.టిలకు ఉపయోగించామని చెప్పమనండి. The amount sanctioned shall be debited in 5475 MH-789 Special Component Plan for Scheduled Castes GH-11 Normal State Plan, NSP, SH-05 Assembly Constituency Development Programme 310/312, other Grant-in-aid 5475 MH-796 Tribal Area Sub Plan, GH-11, Normal State Plan.
ఉ.9.50

మిస్టర్ స్పీకర్ : మీరు చెప్పారు సారాంశం.

డా. ఎన్. జనార్దనరెడ్డి : జీవో ఎంఎస్ 26, ప్లానింగ్ డిపార్టుమెంటు ఇచ్చిన దానిలో శ్రీకాకుళం రు.150 లక్షలు, విశాఖపట్నం రు.162 లక్షలు, విజయనగరం రు.152 లక్షలు, తూర్పు గోదావరి జిల్లా రు.262 లక్షలు, పశ్చిమ గోదావరి రు.200 లక్షలు టోటల్ 5476లో 796 ట్రైబల్స్‌కి ; 2846 లక్షలు ట్రైబల్ సబ్‌ప్లాన్‌కి సంబంధించింది. మొత్తం టోటల్‌గా రూ.36 కోట్ల 87 లక్షలు డిస్ట్రిక్ట్స్‌కి ఇచ్చారు. ఎస్‌సి, ఎస్‌టిలకు సబ్ ప్లాన్‌కి ఇవ్వడం నేరమా? ఎస్‌సి, ఎస్‌టిలకు అన్యాయం చేస్తోంది ఈ ప్రభుత్వం. సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. మీకు పంపిస్తున్నాను సార్. ఇంత దుర్మార్గంగా, అన్యాయంగా చేస్తున్నందుకు మా నిరశన తెలియజేస్తున్నాం సార్.

డా.ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనా సౌలభ్యం కోసం ఏర్పాటు చేశామని చెబుతున్నారు. ఈ రోజు ఈ నిముషానికి మెజారిటీ కాదు గానీ, 99 శాతం ఉద్యోగులు అయా మండల కేంద్రాలలో నివాసం ఉండటం లేదన్న మాట వాస్తవం. అధ్యక్షా, బహుశా సమాధానం తయారు చేసే అధికారులు ఎందుకు ఈ విధంగా దుర్మార్గంగా తయారుచేశారో తెలియదు.

పెద్ద ఎత్తున గ్రామీణ ప్రాంతాలలో ఇందిరమ్మ పథకమైనా కావచ్చు, లేకపోతే ఉపాధి హామీ పథకం కావచ్చు, ఉచిత విద్యుత్ కావచ్చు, ఏదైనా అన్ని సౌకర్యాలు ప్రజలకు అందాలంటే పరిపాలనా అధికారులు, పరిపాలనా విభాగాలు ఆయా మండల కేంద్రాలలో ఉండటం అత్యంత ఆవశ్యకం. ఎటువంటి మొహమాటానికి పోవలసిన అవసరం లేదు. తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నపుడు కూడా ఇదే పరిస్థితి. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడు కూడా ఇదే పరిస్థితి అని మంత్రి గారు గుర్తుంచుకోవాలి.

చాలాసార్లు మాట్లాడినపుడు ఉండటానికి నివాస గృహాలు లేవని, గ్రామీణ ప్రాంతాలలో అధికారులు, వారి సంఘాల వారు చెప్పడం చూస్తున్నాము. ఈ సమస్యను అధిగమించడానికి అనేక బృహత్తర కార్యక్రమాలు రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం ప్రజలలోకి తీసుకువెడుతున్న సందర్భంగా మండల కేంద్రాలలో ఉద్యోగులు ఉండే విధంగా వారి వారి స్థాయిని బట్టి నివాస గృహాలు ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా? ఒకప్పుడు ఉండాలన్న ఆలోచన చేశాము. లేకపోతే అటువంటి ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తద్వారా పెద్ద పెద్ద కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లడానికి అవకాశం ఉంటుంది. ఉదాహరణకు, గ్రామాలలో ఘర్షణలు ఏవైనా జరిగితే అక్కడ ఎస్.ఐ. ఉండడు. గ్రామాలలో ఎక్కడైనా అనారోగ్య పరిస్థితులు ఏర్పడితే డాక్టరు ఉండడు. అగ్నిప్రమాదాలు సంభవిస్తే ఎమ్మార్వో వంటి అధికారులు ఉండరు. అందువల్ల దయచేసి, మండల కేంద్రాలలో అధికారులకు వారి వారి స్థాయిని అనుసరించి నివాస గృహాలు ఏర్పాటు చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, రెవెన్యూ అధికారులకు వసతి సదుపాయం అన్నారు. మండలాలలో ఉండే అందరి అధికారులలో రెవెన్యూ అధికారి ముఖ్యమైన వాడు. ఒక్కొక్క సారి మెజిస్టీరియల్ వ్యవహారాలు చూడవలసి వస్తుంది. తప్పకుండా అన్ని వేళలా అతడు అందుబాటులో ఉండాలి. నిబంధనల ప్రకారం మండల హెడ్ క్వార్టర్సులో అధికారులు ఉండాలి. చాలా చోట్ల ఉండటం లేదని చెబుతున్నారు. అటువంటి వారిపై చర్య తీసుకోవలసిన అవసరం ఉంటుంది. రెండవది, గృహ సదుపాయం కల్పిస్తే మరింత సమర్థతగా పని చేస్తాడన్న అభిప్రాయంతో ప్రభుత్వం ఏకీభవిస్తుంది. దీనికి చాలా నిధులు కావాలి. ప్రయారిటీస్ ఉన్నాయి. మండల రెవెన్యూ కార్యాలయం ఉంది. ఇప్పటి వరకూ 1100 చిల్లర మండలాలు ఉంటే వాటిలో 178 మండలాలకు స్వంత భవనాలు లేని పరిస్థితి ఉంది. ఒక ఫేజ్ కంప్లీట్ అయితే సెకండ్ ఫేజ్‌లో ఎమ్మార్వో లకు గాని, ఇతర ముఖ్యమైన అధికారులకు గాని, అటువంటి సదుపాయం కల్పించే ఆలోచన ప్రభుత్వం చేస్తుంది. కాని సమయం తీసుకోవలసిన అవసరం ఉంది కాబట్టి ప్రభుత్వం తర్వాత పరిశీలిస్తుంది.

**L.A.Q.No.5026 and**
**L.A.Q.No.4888**

MR. SPEAKER: Question Nos.104(5026) and 105(4888) are postponed at the request of members.

MR.SPEAKER: Before taking up Question No.5224, వి. వెంకయ్య గారి జన్మదినం సందర్భంగా ఈ రోజు వారికి సభ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

## స్వాతంత్ర్య సమరయోధులకు ప్రత్యేక పింఛను పథకం

ప్రశ్న నెం.106(5224)

Sarvasri Nomula Narsimhaiah, M.A.Gafoor (Kurnool), T.Veerabhadram (Khammam), Paturu Ramaiah (Nidumolu), Sunnam Rajaiah (Bhadrachalam), J.Ranga Reddy (Miryalaguda), K.Venkatanarsaiah (Madhira), M.Narsimha (Ibrahimpatnam)and K.Lakshmana Murthy (Naguru) -Will the Minister for Revenue, Relief and Rehabilitation be pleased to state:

a) Whether it is a fact that pension has been discontinued to the freedom fighters who crossed the age of 75-80;
b) if so, the steps proposed to be taken to sanction pension for them;
c) Whether there is any proposal to identify the freedom fighters who are starving and not able to fulfil their basic needs and sanction special pension; and
d) if so, the details thereof?

**MINISTER FOR REVENUE, RELIEF AND REHABILITATION(SRI DHARMANA PRASADA RAO):**

a) No, Sir.
b) Does not arise.
c) No, Sir.
d) Does not arise.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రి గారి సమాధానం చూశాక నాకు మాటలు రావడం లేదు. స్వాతంత్ర్య సమర యోధులు చాలా వయసు మళ్లిన వారున్నారని అంటే లేదంటే ఎట్లా? లేరా? ఏమిటి సార్? లేనేలేరట? ప్రశ్నలో 75-80 సంవత్సరాల వయసు పైబడిన వారికి పెన్షను నిలిపి వేసిన మాట వాస్తవం. లేదా? కేంద్ర ప్రభుత్వం వద్ద బండిల్సు ఉన్నాయి. అని ఇక్కడకు రావు, ఇక్కడివి అక్కడకు పోవు. వారికి పింఛను మంజూరు కాక, ఆకలితో బాధ పడుతూ కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితిలో ఉన్నారు స్వాతంత్ర్య సమర యోధులు. అటువంటి వారిని గుర్తించి పెన్షను మంజూరు చేయడానికి ప్రతిపాదన ఉం దా? వారిని అందరినీ తీసుకుని నేను ముఖ్యమంత్రి గారి వద్దకు స్వయంగా వెళ్లాను. వాళ్లంతా వచ్చి సుందయ్య విజ్ఞాన్ భవన్ వద్ద ర్యాలీ పెట్టారు. కోర్టులకు కళ్లు ఉండవు, ప్రభుత్వాలకు ఉంటాయంటారు. ప్రభుత్వాలకు కూడా కళ్లు లేకపోతే బాధాకరం. ఇప్పటికే మీ దగ్గరకు మనం పంపించిన స్టీరింగ్ కమిటీ సుమారు 13 వేలు పంపించింది. 4 వేలు ఢిల్లీలో పెండింగు ఉన్నాయి. వాటికి సంబంధించి, ఎన్నికల ముందు రాజశేఖర రెడ్డి గారు అంతకు ముందున్న మంత్రులు, పెద్దలు ఏ రకంగా అయినా గత ప్రభుత్వంలో తొక్కిపెట్టినదానిని ఇప్పిస్తానని వాగ్దానం చేశారు. అది ఇక్కడకు రావడం లేదు. అత్యంత బాధాకరమైన పరిస్థితులలో వారు మగ్గుతున్నారు. 4 వేలు. కనీసం వ్యవసాయ కూలీలకు పింఛను ఇప్పించమంటున్నారంటే ఎంత తలవంపులు? వాళ్లు విముక్తి కోసం పోరాడి పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆ విముక్తిని మనం అనుభవిస్తున్నాం. కొంతమంది దోచుకుంటున్నారు. కనీసం

ఆ దోపిడీని కొంత అరికట్టినా వీళ్లు లాభపడతారు దానితో. స్వాతంత్ర్య సమర యోధులను ఆదుకునే ఆలోచన లేకపోతే ఎట్లా? దయచేసి, పెద్దలు ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. వారందరినీ ప్రత్యక్షంగా తీసుకుపోయి చూపించాను. అంతా కలిపి నాలుగైదు వేల కంటే ఎక్కువ లేరు. వృద్ధాప్య పింఛను కూలి అడుగుతున్నారు. వైద్యం కోసం అడుగుతున్నారు. అందుకు ఏర్పాటు చేయండి. పెన్షను వచ్చే వరకూ ఆర్థిక సహాయం చేయండి. ప్రావిజన్ లేకపోతే ప్రత్యేకమైన ప్రావిజన్ పెట్టండి.
ఉ. 10 .00

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, నర్సింహయ్యగారు ఎడ్వకేటు, శాసనసభ్యులు ఎంటర్‌ప్రెటేషన్ ఎలా కావాలంటే అలాచేయగలరు . అటువంటి సమర్థత వారికి ఉంది . నేను దీనికి డిస్‌ప్యూట్ కావడంలేదు . వారు వేసిన ప్రశ్న 75, 80 సంవత్సరాలు దాటిన స్వాతంత్ర్య సమరయోధులకు పెన్షన్ ఆపివేసిన విషయం వాస్తవమా అంటే ఒకసారి శాంక్షన్ చేస్తే ఇవ్వకపోతే ఆపివేయడం అవుతుంది . ఆపివేయడం ఎక్కడా జరగలేదు . పెన్షన్ కోసం అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవడం జరుగుతుందనే విషయం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు తెలుసు . ఒకసారి శాంక్షన్ చేసిన తరువాత పెన్షన్‌దారులకు ఆపివేయడం అనే సమస్య ఉత్పన్నం కాదు . అందువలన ప్రభుత్వం నో అంది . ఒకసారి పెన్షన్‌దారుడిగా గుర్తింపు జరిగితే వారు అడిగిన ప్రశ్న ఉత్పన్నం అవుతుంది . కేంద్రప్రభుత్వంలో పెన్షన్ కోసం దరఖాస్తు దారులు ఉన్నారు . వారి తాలూకు డిస్‌ప్యూట్స్ పరిష్కారం కాలేదు . ఈ లోపల రాష్ట్రప్రభుత్వం వారికి కొంత మొత్తం ఇవ్వాలనే మాట అన్నారు . అటువంటి ఆలోచన ప్రభుత్వానికి లేదు . కేంద్రప్రభుత్వం వద్ద కొన్ని దరఖాస్తులు ఉంటే వాటిని దర్యాప్తు చేయాలని రిఫర్ చేశారు . రాష్ట్రప్రభుత్వం డైరెక్టర్ విజిలెన్స్ వారికి రిఫర్ చేసింది, ఇందులో కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవం . 7 వేల చిల్లర దరఖాస్తులు దర్యాప్తు చేయడానికి కొంత వ్యవధి తీసుకుంటుంది . ఈ లోపల రాజేశ్వర రావుగారు కొంతమందిని తీసుకుని వచ్చి నన్ను కలిశారు, ముఖ్యమంత్రిగారిని కలిసి విజ్ఞప్తి చేశారు . తొందరగా పరిష్కారం చేసి కేంద్రప్రభుత్వానికి పంపాలని అన్నారు. రాష్ట్రప్రభుత్వం తరఫున సంబంధిత విజిలెన్స్ డైరెక్టర్‌ను నియమించి, త్వరగా దీనికి సంబంధించిన ఎంక్వయిరీ పూర్తిచేసి కేంద్రప్రభుత్వానికి పంపే కార్యక్రమం తప్పకుండా చేయడం జరుగుతుంది . రాజేశ్వర రావుగారు ఈ పనిమీదనే ఢిల్లీ కూడా వెళ్లారు . వారు వచ్చినపుడు మొన్ననే సంబంధిత శాఖల సెక్రటరీలను పిలిపించి మాట్లాడాను . సీనియర్ అధికారలను పిలిపించాము . ఉన్న పరిస్థితిని సమీక్షించి వీలయినంత త్వరగా దర్యాప్తు పూర్తి చేస్తామని చెప్పారు .

మిస్టర్ స్పీకర్ : రాజేశ్వర రావుగారు దానికి అధ్యక్షులుగా ఉన్నారు వారి నుండి సమాచారం తెప్పించుకుని చేయండి .

శ్రీ ధర్మాన ప్రసాద రావు : వీలైనంత త్వరగా ఈ దర్యాప్తు చేసే కార్యక్రమం ప్రభుత్వం చేస్తుంది .

( టిడిపి గౌరవసభ్యుడు శ్రీ సిహెచ్ రాజేశ్వర రావు తమకు అవకాశం ఇవ్వాలని కోరసాగారు )

మిస్టర్ స్పీకర్ : మీతో మాట్లాడి వారు సార్టవుట్ చేస్తారు . కూర్చోండి .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారు చిన్న టైప్ మిస్టేక్ పట్టుకుని చెబుతున్నారు గానీ రెండవ ప్రశ్నలో క్లియర్‌గా చెప్పారు . మంజూరుచేసే ప్రతిపాదన లేదని అన్నారు నేను అటువైపు వెళ్లను . కానీ 7 వేల మందికి సంబంధించి అనర్హులకు పెన్షన్లు వచ్చాయని అంటున్నారు . ఇది కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు సంబంధించిన అంశం . అనర్హులకు పెన్షన్లు వచ్చాయిని అర్హులను ఆకలి చావులు చంపుతారా ? చాలా బాధతో చెబుతున్నాను . 5, 6 రోజుల

క్రితం పోయిన ఆదివారం మా దగ్గరకు వెళ్లాను. వీర తెలంగాణా, వేరు తెలంగాణా కాదు అని గళం ఎత్తి పాట పాడిన సారాంశంలో నల్గొండ జిల్లాలో గొడ్డు గంగులు, గొడ్డు కొమరయ్య వారసత్వంలో ఉన్నవాడు చనిపోతే కనీసం వృద్ధాప్యం పించనయినా ఇవ్వాలని భార్య అడుగుతున్నది. రు. 5 కోట్లయితే మొత్తం అందరికీ సరిపోతుంది. ఎలుకలు ఉన్నాయని ఇల్లు తగులబెట్టుకుంటామా ? తింటున్నపుడు మెతుకులు రాలిపోతాయి. ప్రభుత్వానికి ఈ రు. 5 కోట్లు చిల్లర ఖర్చు వంటిది. టెక్నికల్‌గా రాష్ట్రప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేయడానికి వీలులేదు అంటున్నారు. కనీసం అటువంటి వారిని ఐడెంటిఫై చేసి కనీస అవసరాలకు ఖర్చులకు ఇవ్వండి. దయచేసి ముఖ్యమంత్రిగారు రియాక్ట్ కావాలి. వైద్యం విషయంలో ఆలోచించాలి. కనీసం అప్పటివరకు ఎంతో కొంత సహాయం చేయాలని కోరుతున్నాను. దయచేసి ముఖ్యమంత్రిగారు అర్థం చేసుకోండి. ఈ వారసులం. విముక్తి కోసం పోరాటం చేసిన వారి వారసులం మనం.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : ఫ్రీడం ఫైటర్స్ పట్ల రాష్ట్రప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు, వారిపట్ల గౌరవం లేదు అనే భావన ఏ మాత్రమూ వాస్తవం కాదు. రాష్ట్రప్రభుత్వ పరిధిలో ఉండే ఫ్రీడం ఫైటర్లకు పెన్షన్లు సవ్యంగా అందుతున్నాయి, వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవడం జరుగుతున్నది. కేంద్రప్రభుత్వ పరిధిలో వచ్చిన రజాకార్ మూవ్‌మెంట్ వారంతా మీకు తెలుసు. వీటిపై కొన్ని కంప్లయింట్స్ కేంద్రప్రభుత్వం తీసుకున్నందున రాష్ట్రప్రభుత్వానికి రిఫర్‌చేసి వీటిపై దర్యాప్తు చేశాము తప్ప రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాదు. త్వరగా జరగాలి చాలామంది చనిపోతున్నారు అంటున్నారు, మొన్న కొంతమంది గౌరవసభ్యులు నా దృష్టికి తెచ్చారు కాబట్టి త్వరగా చేయాలనే ప్రయత్నంలో ఉన్నాము. రాష్ట్రప్రభుత్వం వీరికి ప్రత్యేకంగా పెన్షన్లు ఇవ్వడం అనే పథకం రాష్ట్రప్రభుత్వంలో లేదు. సాధ్యం కాదని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : సరిపోయింది. నర్సింహయ్యగారూ, వారు చాలా స్పెసిఫిక్‌గా చెప్పారు. సబ్జక్టు కేంద్రప్రభుత్వానిది. అక్కడ వారు ఎంక్వయిరీ చేయాలని చెప్పారు. ప్రభుత్వం త్వరగా చేస్తామని చెబుతున్నారు. మీరు చెప్పిన పర్టిక్యులర్ కేసులో ఆ విధవరాలు గారు మీరు కలిసినపుడు ఆవేదన వ్యక్తం చేశారని చెప్పారు. దానిని సింపతిటిక్‌గా తీసుకుని రిలీఫ్ ఇవ్వండి అని కోరుతున్నారు. దానిపైన వీలుంటే ఆలోచన చేయండి.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, మీకు తెలుసు. వృద్ధాప్య పెన్షనులు ప్రభుత్వం లిబరల్‌గా ఇస్తున్నది అని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. మూడు సంవత్సరాలలో అందరూ కవర్ అవుతారు. వృద్ధాప్య పెన్షను సమస్య కాదు. జిల్లా కలక్టరు గారికి చెప్పినా ఇస్తారు. ప్రభుత్వం తప్పకుండా పాజిటివ్‌గా స్పందిస్తుంది. ఫ్రీడం ఫైటర్స్‌కు సంబంధించి తప్పకుండా త్వరగా మావంతు చర్యలు తీసుకుంటాము. మా దృష్టికి వచ్చింది. ఆవేదన అర్థం అయింది. సాధ్యమైనంత త్వరగా రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది.

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్యగారూ, వారు ప్రభుత్వంలో ఉన్న పొజీషన్ చెప్పారు.

శ్రీ నోముల నర్సింహయ్య : నేను వేరే ఉద్దేశ్యంతో అనడంలేదు. చావు బ్రతుకుల మధ్య వున్న వారికి ఆర్థిక సహాయం చేస్తారా ? కనీసం వారికి బస్‌పాస్‌లు ఇవ్వండి. గుర్తించి వైద్య సదుపాయం ఏర్పాటుచేయండి. అది గుర్తించమనండి. వృద్ధాప్యపెన్షనులు వ్యవసాయ కూలీలకు వస్తుంది. అది ఇస్తే ఈ ప్రభుత్వానికి ఎన్ని రకాలుగా తలవంపులు అనేది చెబుతున్నాను. ఆర్థిక సహాయం, వైద్యానికి గుర్తించి చేస్తారా లేదా ? వారు మనకోసం చేసిన వారు, సీనియర్ సిటిజెన్స్, అన్ని రకాలుగా వారసులం అంటున్నాము, గాంధీగారి వారసులం అంటున్నాము. ఆ తరాన్ని మనం గౌరవిస్తున్నాము. అన్నంపెట్టిన చేతికి సున్నం పెడతామా చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : రాజేశ్వర రావుగారు ఫ్రీడం ఫైటర్స్ అసోసియేషన్‌కు అధ్యక్షులుగా వున్నారు . For the first time I am exempting the rule in so far as it relates to single supplementary after 9.30. As a special case I am allowing Rajeswara Rao Garu to speak.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో వెనుక హైదరాబాద్ స్టేట్‌లో ఉన్న సమరయోధులకు పెన్షన్లు ఇచ్చి కేంద్రప్రభుత్వంతో నియమించబడిన స్క్రీనింగ్ కమిటీకి నేను అధ్యక్షుడిని . నర్సింహయ్యగారు చెప్పినట్లు , 41 వేలు పరిశీలించిన తరువాత 13 వేల 505 కేసులకు రికమండ్ చేశాము . పెన్షన్లు ప్రారంభం అయిన తరువాత ఆనాడు కేంద్రప్రభుత్వంలో అనుమానం మీద అన్ని స్టేట్ గవర్నమెంట్స్ కు పంపి మళ్లీ రీ వెరిఫికేషన్ చేయమని అన్నారు . కేంద్రంలో వెరిఫికేషన్ ప్రాసెస్, గైడెన్స్, గైడ్‌లైన్స్ ఇవ్వడానికి రెండుమూడు సంవత్సరాలు పట్టింది . 6 , 7 వేల కేసులు వెరిఫై చేసి ఢిల్లీ వెళ్లడం జరిగింది . ఆంధ్రప్రదేశ ప్రభుత్వం వద్ద కూడా 900 కేసులు వెరిఫికేషన్ జరిగింది మంత్రిగారి సమక్షంలో ఉందని అధికారులు చెబుతున్నారు . జరుగుతున్న పొరబాటు పైన కేంద్రానికి ఒకరిద్దరు పెన్షనుదారులు ''మాకు ఇవ్వలేదు, కమిటీ అన్యాయం చేసింది, సహాయం చేయలేదు'' అన్నపుడు 30 వేల మందిని రిజక్ట్ చేస్తే, ఏదో ఒక 10 మంది కంప్లయంట్ చేస్తే మొత్తం 13 వేలు చేయాలని కేంద్రం చెప్పింది. చేశారు సరిపోయింది . మళ్లీ నలుగురైదుగురు కంప్లయింట్ చేస్తే నిజం అయితే తీసివేయండి, మాకు అభ్యంతరం లేదు, అన్నీ ఎంక్వయిరీ చేయాలని మన సెక్రటేరియట్ విజిలెన్స్ కమీషన్‌కు పంపడం జరిగింది . ఇది అన్యాయమని మంత్రిగారి దృష్టికి తెస్తూ, నా సమక్షంలో అధికారులను సమావేశానికి పిలిచారు . సంతోషం . వారికి ఉన్న కేసులను త్వరగా పరిశీలించి పంపాలని చెప్పారు . ముఖ్యమంత్రిగారు ఇక్కడ లేరుగానీ స్టేట్ పెన్షనర్లు వేరే వున్నారు . స్టేట్ ఫ్రీడం ఫైటర్స్‌కు రు . 500 ఇస్తే, అప్పటి ముఖ్యమంత్రిగారిని రిక్వెస్ట్ చేస్తే రు . 1000 చేశారు . కేంద్ర పెన్షన్లు నెలకు రు . 6 వేలు వస్తుంటే స్టేట్ పెన్షను రు . 1000 వస్తుంది . దీనిని పెంచాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని మా సంస్థ తరఫున రిక్వెస్ట్ చేస్తున్నాను . తప్పకుండా వచ్చే బడ్జెట్‌లో ఆలోచిస్తామని అన్నారు . ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి మనవిచేస్తున్నాను . ఈ రు . 1000 లు ఏ మాత్రమూ సరిపోదు . తప్పకుండా కేంద్ర దామాషా దృష్టిలో పెట్టుకుని గణనీయమైన మేరకు స్టేట్ పెన్షను పెంచాలని వారిని కోరుతున్నాను .
ఉ.10.10

రెండో విషయం ఏమిటంటే, నరసింహయ్య గారు ఇప్పుడు చాలా స్పష్టంగా చెప్పారు, వారి దయనీయమైన పరిస్థితిని గురించి, అత్యంత బాధాకరమైన పరిస్థితి గురించి. వారందరూ వ్యవసాయ కార్మికులు, గ్రామ సీమలలో నల్గొండ, వరంగల్లు, కరీంనగర్, ఖమ్మం జిల్లాలలో వున్న వారు. వారికి ఇది తప్ప వేరే మార్గం లేదు. తెల్ల బట్టలు వేసుకుని తెలంగాణాలో అనేకమంది సాయుధులైన సైనికుల లాగ పోరాటాలు చేసిన ఘన చరిత్ర వుంది. దానిని దృష్టిలో పెట్టుకుని, పెండింగ్‌లో వున్న కేసులను త్వరలో ఢిల్లీకి పంపించమని, స్టేట్ పెన్షనర్లకు ఇచ్చే పెన్షన్ మొత్తం చాలడం లేదు కాబట్టి దానిని పెంచాలనీ, అవసరమైతే అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి, త్వరగా ఈ సమస్యను పరిష్కారం చేస్తే, పేదలకూ, ఫ్రీడమ్ ఫైటర్లకూ న్యాయం చేసిన వారం అవుతామని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : స్పీకర్ సర్, ఇందులో 3 అంశాలు ఇమిడి వున్నాయి. గౌరవ సభ్యులు నోముల నరసింహయ్య గారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ పరిధిలో దరఖాస్తు చేసుకున్నవి దర్యాప్తు జరిపే లోపు కొన్ని సదుపాయాలు వారికి అందించమని అన్నారు. అవి, బస్ పాస్, మెడికల్ ఫెసిలిటీస్, ఇంకా ఆర్థికమైన సహాయం అందించమని అడిగారు. అదే విధంగా ఇపుడు జరుగుతున్న దర్యాప్తును వేగవంతం చేయించమని అన్నారు. స్టేట్ పెన్షనర్ల పెన్షన్స్ మొత్తాలను పెంచాలని కూడా అన్నారు, వాటిని పరిశీలించడం జరుగుతుంది. ఈ మూడు అంశాలపై ఈ క్వశ్చన్‌తో సంబంధం లేకుండా నేను వెంటనే చర్య

తీసుకుంటాను. తప్పకుండా ఈ అంశాన్ని ఈ ప్రభుత్వం వేరే సందర్భంలో పరిశీలిస్తుంది. ఇది ఈ సభలో ఇప్పుడే ప్రకటించడానికి వీలు లేదు. ఫ్రీడమ్ ఫైటర్స్ పట్ల ఈ ప్రభుత్వానికి గౌరవం వుంది. వారి సేవల పట్ల పూర్తిగా ప్రభుత్వానికి అవగాహన వుంది. వారి పట్ల ఎటువంటి నిర్లక్ష్య భావమూ ప్రభుత్వానికి లేదు. వారు చెప్పిన అంశాలపై ప్రభుత్వం త్వరత్వరగా చర్య తీసుకోవడం జరుగుతుందని తమరి ద్వారా వారికి మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య ః ఎప్పటిలోగా చేస్తారు ? అవతల వారు చచ్చిపోతున్నారండీ.

మిస్టర్ స్పీకర్ ః నోముల నరసింహయ్య గారూ, మంత్రి గారు చెప్పారు. He gave you relevant answer. If you need more information on that, you have several occasions to raise the matter. వారు ఎక్స్‌పిడైట్ చేస్తామని అన్నారు, ఎప్పుడు చేస్తారు, ఏ తేదీలోగా చేస్తామని అంటే, వారు త్వరగానే చేస్తామని అన్నారు, That itself is enough. ఈ సభ ఈ రోజుతో ముగిసిపోయేది కాదు కదా, మీరు సభ్యులుగా వస్తూనే వుంటారు.

( తిరిగి అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య ః సర్, నేను ప్రొటెస్ట్ చేస్తాను.

MR. SPEAKER : This is not proper. This is not fair. మీరు వేసిన ప్రశ్నను చూడండి. ప్రభుత్వం నుంచి వచ్చిన సమాధానాన్ని చూడండి. దానిపైన మీకు వున్న డిమాండ్స్ ఏమిటో చెప్పండి. మీరు అడిగిన దానికి వారు అవునన్నారు, ఎక్స్‌పిడైట్ చేస్తానని అన్నారు. దాని మీద మళ్లీ నిరసన ఏమిటండీ ?

శ్రీ ఎం.ఎ.గఫూర్ ః సర్, స్వాతంత్ర్య సమర యోధుల గురించి ఎంక్వైరీ జరిపించేందుకు 7 సంవత్సరాల సమయం పడుతుందా ?

శ్రీ నోముల నర్సింహయ్య ః సర్, నేను అనేది, ప్రభుత్వాల అసమర్ధతతో నకిలీలు, అనర్హులు వచ్చి వుంటారు. వారికి ఆర్థిక సహాయం, మందులు, వారికి సంబంధించిన కనీస అవసరాలు, బస్ పాస్ వంటి సౌకర్యాలు అందజేస్తామని అన్నారు. పోయిన సారీ సభలో చర్చకు వచ్చింది, అంతకు ముందూ వచ్చింది, ఇప్పుడూ వచ్చింది, వారు పరిశీలన చేస్తామనే అంటున్నారు. బ్రతికుండగా మంచినీరు పోయలేదు కాని, చచ్చిపోయిన తరువాత పెద్ద సమాధి కడతారా ? నేను అనేది ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే, ఈ సమస్య పరిష్కారానికి రు.5 కోట్లు దాటదు. మీ దగ్గర దరఖాస్తులు వున్నాయి, డివిజన్ల వారీగా చాలా మంది వున్నారు. వారు మన కోసం పని చేసిన వారు, మనకు స్వాతంత్ర్యం తెచ్చిన వారు. వారిని పట్టించుకోమంటే ఎట్లా ?

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః సర్, కేంద్ర ప్రభుత్వ పెన్షన్ పథకం క్రింద నార్మ్స్ ఏమిటనేది చాలా స్పెసిఫిక్‌గా వున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ పొందడానికి వేరే గైడ్ లైన్స్ వున్నాయి. ఈ పరిధిలో లేనటువంటి రజాకార్ల మూవ్‌మెంట్‌లో పార్టిసిపేట్ చేసిన వారి గురించి ఆనాడు ఇందిరాగాంధీ గారు పరిశీలించడానికి ఒప్పుకున్నారు. అందులో డిస్‌ప్యూట్ లేదు. అయితే, దాని మీద కొన్ని పిటీషన్స్ వస్తే, , కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి దర్యాప్తు చేయించమని పంపించింది. వాటిని ఎన్‌ఫోర్స్‌మెంట్ వారికి రిఫర్ చేయడం జరిగింది. వారి రిపోర్టు కోసం వెయిట్ చేస్తున్నాము. దర్యాప్తు త్వరగా జరిపించాలని వారు చెప్పారు, త్వరగా డైరక్టర్, ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను పిలిపించి మాట్లాడడం జరుగుతుంది, త్వరగా చేయించే ప్రయత్నం చేస్తాము. ఆల్టర్‌నేటివ్ కూడా చూస్తాము. నోముల నరసింహయ్య గారు కొంత మొత్తం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇప్పించాలని చెప్పారు. ఇది వెంటనే సభలో చెప్పేది కాదు.

బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టాలి. ఫ్రీడమ్ ఫైటర్స్ కోసం పెట్టిన ప్రొవిజన్ సరిపోవాలి. దీని గురించి వేరే సందర్భంలో మాట్లాడదాము. ఈ విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంది. దీనిని గురించి ఇప్పుడే ప్రకటించాలి అంటే కష్టం.

శ్రీ నోముల నర్సింహయ్య : సర్, ఒక్క నిమిషం ...

MR. SPEAKER : The Government has made its stand very clear. ప్రతి దానికీ సమయం కేటాయించాలంటారు. మళ్లీ మీరే .. contradict your own statement.

**Question No.107( 4707) has been postponed at the request of the Member.**

## జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పట్టణ పునరుద్ధరణ కార్యక్రమం క్రింది పనులు

ప్రశ్న నెం.**108(5159)**

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ (చాంద్రాయణగుట్ట ), ముంతాజ్ అహ్మద్ ఖాన్ (యాకత్‌పురా), మహమ్మద్ ముక్తాదా ఖాన్(కార్వానా), సయ్యద్ అహమ్మద్ పాషా ఖాద్రి (చార్మినార్), మహమ్మద్ మోజామ్ ఖాన్ (ఆసిఫ్‌నగర్) – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) కేంద్ర ప్రభుత్వం జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యువల్ మిషన్ క్రింద ఆంధ్ర ప్రదేశ్‌కు నిధులు ప్రకటించిన విషయం వాస్తవమేనా ?

ఆ) ఈ మిషన్‌ను హైదరాబాద్‌కు కూడా వర్తింపజేసిన విషయం వాస్తవమేనా ?

ఇ) ఈ మిషన్‌ను వర్తింపజేసిన నగరాల వివరాలు ఏమిటి, రాష్ట్రానికి ఎంత మొత్తం కేటాయించడమైంది ?

ఈ ) హైదరాబాదు నగరంలో ప్రారంభిస్తున్న పనుల వివరాలతో పాటు ఈ మిషన్ చేపడుతున్న పథకాల వివరాలు ఏమిటి ?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ( శ్రీ కోనేరు రంగారావు ):**

అ) అవునండీ. కేంద్ర ప్రభుత్వం 3 నగరాలకు అంటే హైదరాబాదు, విశాఖపట్టణం, విజయవాడలకు నిధులు సమకూర్చడం కోసం '' జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం. '' ను ప్రారంభించింది.

ఆ) అవునండీ

ఇ) దేశంలోని 63 నగరాలను గుర్తించి, ఈ మిషన్‌ను వర్తింపజేయడమైనది. వాటిలో హైదరాబాదు, విశాఖపట్టణం, విజయవాడ, మూడు నగరాలను కూడా చేర్చడమైనది.

ఇప్పటివరకూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి నిర్దిష్ట మొత్తాన్ని కేటాయించలేదు. ఎ.పి.యు.ఎఫ్.ఐ.డి.సి., సవివరమైన ప్రాజక్ట్ రిపోర్టులను మదింపు చేసి, గౌరవ ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన రాష్ట్ర స్థాయీ స్టీరింగ్ కమిటీ కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసిన తరువాత ప్రాజక్ట్‌ల మంజూరుతో నిధులు కేటాయించడమవుతుంది.

ఈ ) సాధారణంగా, త్రాగునీరు, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, వరద నీటి డ్రైన్లను మెరుగుపరచడం, ఫ్లై ఓవర్లు, రోడ్డు వైడెనింగ్, ఇ-గవర్నెన్స్, చార్మినార్ పెడస్ట్రియనైజేషన్ ప్రాజక్ట్, సేవ్ మూసి క్యాంపెయిన్, మురుగువాడల అభివృద్ధి పనులు వంటి ప్రాజక్ట్లను ప్రతిపాదించడమైంది. ఎటువంటి పనిని ఇప్పటి వరకూ ప్రారంభించలేదు.

SRI AKBARUDDIN OWAISI : Sir, my first question is whether it is a fact that the Central Government announced funds to Andhra Pradesh under the Jawaharlal Nehru National Urban Renewal Mission and the answer given for that is 'yes sir'.

Sir, the second question is whether it is also a fact that under this Mission, Hyderabad is covered and the answer given was again 'yes sir'. Sir, first of all, I want to know as to how many funds were allocated. Any specific fund was provided or not? Is it not there a figure pertaining to the same? Sir, I would also like to know as to what are the guidelines under which such funds are allocated?

Secondly, Sir what would be the areas that were covered under Hyderabad city ? I would also like to know that the funds earmarked would only be spent in the areas under the jurisdiction of the Corporation or will they be spent in the areas outside the jurisdiction of the Corporation? I would also request the Minister to enlighten me with regard to the share of Central funds and the State funds. The funding pattern should be explained. What is the time to be taken for completion of this Mission.

Sir the proposals with regard to the project have already been submitted to the Government by the Municipal Corporation of Hyderabad. What are the estimates submitted by the Corporation? What are the requirements that have been mentioned in that? Sir, under this Mission whether there is any proposal to take up Phase - III of Krishna Water Project. What is the total amount allocated for Charminar Pedestrianisation Project, the Musi Project and for the proposed flyovers to be built in the city. I would also like to know the State's share and the Central share in the said works.
ఉ.10.20

శ్రీ కోనేరు రంగారావుః 27.2.2006న గౌరవ ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటి మీటింగ్ జరిగింది. ఈ స్టీరింగ్ కమిటి చేసిన సిఫారసులు రు.2,865 కోట్లు. ఈ పట్టణాలకు నిధులు ఇవ్వాలని చెప్పడం, ఆ విధంగా ఒక అభ్యర్ధన చేయడం జరిగింది. ఇందులో హైదరాబాదుకు సంబంధించి రు.2,437 కోట్లు, విజయవాడకి సంబంధించి రు.101 కోట్లు, విశాఖపట్టణంకి సంబంధించి రు.327 కోట్లకు ఉంది. ఈ పథకాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు చెల్లించవలసిన వివరాలు చెబుతాను. హైదరాబాద్కి కేంద్ర ప్రభుత్వం 35 శాతం నిధులు ఇస్తారు. రాష్ట్ర ప్రభుత్వం 15 శాతం నిధులు ఇవ్వడం జరుగుతుంది. మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ 50 శాతం వరకూ వీరు ఈ ఖర్చులో భరించవలసి ఉంటుంది. విజయవాడకి సంబంధించి 50 శాతం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం, ఆ స్థానిక సంస్థ 30 శాతం భరించవలసి ఉంటుంది. విశాఖపట్టణానికి సంబంధించి 50 శాతం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం, సదరు స్థానిక సంస్థ 30 శాతం భరించవలసి ఉంటుంది. ఈ పథకం ద్వారా ఓల్డ్ సిటికి ప్రతిపాదించిన నిధులు ఈ విధంగా ఉన్నాయి ఈ పథకం అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ గవర్నెన్స్ ప్రణాళికతో ఉంటుంది. సేవ్ మూసి క్యాంపెయిన్కి రు.48 కోట్లు పెట్టాము. ప్రపోజల్స్ కేంద్ర ప్రభుత్వానికి అవసరమని పంపించాము. రు.40 కోట్లు పెట్టాము. వరద నీటి కాలువలకు రు.147 కోట్లు పెడితే ఓల్డ్ సిటికి ప్రత్యేకంగా రు.117 కోట్ల ప్రపోజల్స్ పంపించాము. అర్బన్ ట్రాన్స్పోర్ట్ కోసం రు.324 ప్రపోజల్స్ తయారుచేస్తే, ఓల్డ్ సిటి కి రు.96 కోట్లు పెట్టడం జరిగింది చార్మినార్ పెడస్ట్రినైజేషన్ మొత్తం ఓల్డ్ సిటికి రు.49 కోట్ల ప్రపోజల్స్ పెట్టడం జరిగింది. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్కి రు. 27 కోట్లయితే, ఓల్డ్ సిటి కోసం రు.10 కోట్లు ప్రపోజల్స్లో ఉంది. రేడియల్ రోడ్స్కి రు.109 కోట్లు ప్రపోజల్స్ ఉంటే, రు.40 కోట్లు అందులో ఓల్డ్ సిటికి ప్రపోజల్స్ పంపిచడం జరిగింది. ఇవి యంసిహెచ్కి సంబంధించిన వివరాలు. 2005-06 కి యంసిహెచ్ కొరకు ప్రతిపాదించిన ప్రాజెక్ట్ రు.526 కోట్లు. ఓల్డ్ సిటికి ప్రతిపాదించింది రు.289 కోట్లు. అర్బన్ పవర్ కాంపొనెంట్కి ప్రతిపాదించిన అంచనా రు.197 కోట్లు. ఓల్డ్ సిటి కోసం రు.50 కోట్లు, హౌజింగ్ కాంపొనెంట్

క్రింద రు. 588 కోట్లు, ఓల్డ్ సిటికి ప్రతిపాదించింది రు.150 కోట్లు జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్‌కి ఇచ్చిన నిధులు, ఓల్డ్ సిటికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి ఈ ప్రపోజల్స్‌లో అంతా కూడా వారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయించడం జరిగింది. ఓల్డ్ సిటికి ఈ నిధుల నుండి డబ్బులు రావడానికిగాను సదరు ప్రపోజల్స్‌ని తప్పకుండా మంజూరు అవ్వడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI : Sir, I had asked a very simple question. Sir, first and foremost question was with regard to the guidelines. The Minister has not replied that. I also raised a question with regard the funding pattern, ie., the share of State and Central Governments. Sir, it is sad that the amount that is going to spend in old city is only 20%. Again, injustice is being done to Old City. Sir, Yesterday there was a mention in the House with regard to investments coming from outside to Hyderabad. It was told that we are inviting multi nationals to come and invest in Hyderabad and huge investments are expected to come. Sir, investments would only come when there is communal harmony in the city.

Sir, one thing, which is to be understood by every body is, why is it a boy or any youth is being nabbed or arrested in the old city in ISI related or any other anti-social activity. Sir, arrested youth would only come from the old city. Why is it they are not coming Banjara Hills or Jubilee Hills? Why is it they come only from the old city? Sir, this is happening because old city does not have any facility. There is no infrastructure, there are no jobs, there are no opportunities and there is not even a stadium or playground. Virtually, there is no development in old city and this is reason for all these things.

Sir, I would like to ask as to whether the Charminar Pedestrianisation Project is going to create any employment opportunities to the youth ? Sir, under this mission, not even a single flyover is being constructed in old city. All the flyovers are going to be constructed in the new city. A 24 Kms. flyover has been proposed under this scheme, outer ring road has been proposed, but none of them are going to contribute for the development of old city. I request the Minister to kindly answer all the points raised by me.

శ్రీ కోనేరు రంగారావుః రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల, లోకల్‌బాడీ షేర్స్ గురించి వివరంగా చెప్పాను. వారు మాట్లాడుతూ,లాంగ్ స్టాండింగ్ డిమాండ్స్ చెప్పారు. ఈ ఓల్డ్ సిటికి ఫ్లయి ఓవర్ లేదనీ, ప్లే గ్రౌండ్ మొదలైనవి లేదని చెప్పారు.
ఉ.10.30

మూడవది, స్టార్ట్ చేయాలని అనుకొంటున్నాము. అప్రాప్రియేట్ ప్లేసెస్‌లో చేయాలని అనుకొంటున్నాము. దానిని పరిశీలిస్తాము. గైడ్‌లైన్స్ ని గౌరవ సభ్యులకు పంపిస్తానని చెప్పాను. తప్పకుండా ఓల్డ్ సిటీకి ఒక ప్రత్యేకమైన ప్రాధాన్యతనిచ్చి, గౌరవ సభ్యులు ఆకాంక్షిస్తున్న విధంగా నేషనల్‌గా వచ్చే నిధులను తప్పకుండా ఇస్తాము. వారు కోరిన అనేక విషయాలను సాధ్యమైనంత వరకు పరిశీలన చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం.

SRI AKBARUDDIN OWAISI: My question is simple. Now, the Government is proposing Greater Hyderabad by including the adjoining municipalities. However, the funds are coming for Hyderabad City and it should be used for Hyderabad City only.

I have asked for the guidelines because these funds are coming for the city and the proposal should be given by the M.C.H. The Government has recently proposed Greater Hyderabad and now, the proposal that has been given by the Steering Committee, which the Hon'ble Minister was

mentioning will cover all the adjoining municipalities. When the funds are coming for Hyderabad City, it should be used for the limits of Municipal Corporation of Hyderabad.

మిస్టర్ స్పీకర్ :– వచ్చిన నిధులను ప్రత్యేకంగా దీనిపైనే వాడాలని వారు అడుగుతున్నారు.

శ్రీ కోనేరు రంగారావు :– అధ్యక్షా, గ్రేటర్ హైదరాబాద్‌లో చేర్చే మునిసిపాలిటీలకు కూడా జవహర్‌లాల్‌నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యువల్ మిషన్ ఫండ్స్ ఖర్చు చేయడానికి అవకాశం ఉంటుంది. ఓల్డ్ సిటీకి ఖర్చు చేయడానికి అవకాశం ఉంటుంది. గ్రేటర్ హైదరాబాద్‌గా డిక్లేర్ చేశాము.

SRI AKBARUDDIN OWIAISI: No, sir. It is not correct.

MR. SPEAKER: Let the Minister reply.

శ్రీ కోనేరు రంగారావు :– అధ్యక్షా, నిధులు వచ్చిన తరువాత, గ్రేటర్ హైదరాబాద్ ఫార్మేషన్ అయ్యాక, తప్పకుండా అది అవుతుందని అనుకొంటున్నాము. దాని కోసం ప్రయత్నం కూడా చేస్తున్నాము. గ్రేటర్ హైదరాబాద్‌గా ఫార్మేషన్ అయిన తరువాత, అనుబంధంగా ఉన్న మునిసిపాలిటీలకు కూడా తప్పకుండా ఈ నిధులు ఖర్చు చేయడం జరుగుతుంది. దాని గురించి ఆలోచన చేయాల్సిన అవసరం లేదు. ప్రత్యేకంగా ఓల్డ్ సిటీకి ప్రాధాన్యత ఇస్తున్నాము. గైడ్‌లైన్స్ కావాలంటే సభ్యునికి పంపిస్తాను.

MR. SPEAKER: Since you have raised apprehensions, the Minister will forward the guidelines.

SRI AKBARUDDIN OWAISI: The Greater Hyderabad has not come. Then how can he use these funds for the Greater Hyderabad? Crores of Corporation funds are used for the plenary meetings. Whose money is it?

(అంతరాయం)

శ్రీ నాయని నర్సింహారెడ్డి (ముషీరాబాద్):– గ్రేటర్ హైదరాబాద్ కాలేదు. వాటికి ఎట్లా ఇస్తారు.

MR.SPEAKER : The Minister came forward to submit guidelines. You can look at the guidelines.

SRI AKBARUDDIN OWAISI: I am having guidelines with me. If you want, I will read out. I come prepared with full information. The guidelines clearly say that the funds should be used within the limits of the concerned Corporation.

(INTERRUPTIONS)

MR. SPEAKER: What is your objection?

SRI AKBARUDDIN OWAISI: I have the guidelines, which clearly says that these funds should be used in the jurisdiction and the limits of the Corporation. Secondly, from the last two years Rs.130 crores of money, which was due to M.C.H., has not been paid and in such a case how can the Corporation generate 50% funds? Further, the Corporation funds are spent in Gachi Bowli area and what about the Old City?

శ్రీ కోనేరు రంగారావు :- గ్రేటర్ హైదరాబాద్ అనుబంధంగా ఉన్న మునిసిపాలిటీలు ఇంకా చేరలేదు కనుక, ఇప్పుడున్న మునిసిపల్ కార్పోరేషన్ ఓల్డ్ సిటీ మరియు న్యూ సిటీకి ఖర్చు చేయడానికి ప్రపోజల్స్ పంపించాము. వాటికి ప్రాధాన్యత ఉంది. గ్రేటర్ హైదరాబాద్‌గా డిక్లేర్ అయిన తరువాత అవి ఇందులో కలిసిన తరువాత నేషనల్ రెన్యువల్ మిషన్ నిధులు వాటికి కుడా ఖర్చు చేయడానికి ప్రయత్నం చేస్తాము. ప్రస్తుతం మేము పెట్టిన ప్రపోజల్స్ కార్పోరేషన్‌కి ఏర్పాటు చేశాము. అది ఓల్డ్ సిటికి...

SRI AKBARUDDIN OWAISI: The Hon'ble Minister can call for a meeting of all the City M.L.As., and give us power point presentation.

శ్రీ కోనేరు రంగారావు :- 10వ తేదీన సిటిలో ఉన్న ఎమ్.ఎల్.ఏ.లు, ఎమ్.పి.లు మరియు మంత్రులతో మీటింగ్ ఏర్పాటు చ్తేసున్నాను. ఆ మీటింగ్ నోటీసు కూడా పంపిస్తున్నాను. తప్పకుండా మీటింగ్ ఏర్పాటు చేస్తాను.

MR.SPEAKER: The Minister has agreed for the meeting.

(INTERRUPTIONS)

SRI AKBARUDDIN OWAISI: I have asked about the Moosi River Project. The Minister should have given the reply but nothing has been mentioned. This shows the seriousness of the Government about the Old City.

MR. SPEAKER: You wanted a meeting with the City M.L.As., and the Government has agreed for it.

## నాబార్డు నిధులతో పాఠశాల భవనాల నిర్మాణం

ప్రశ్న నెం.109(4508)

సర్వశ్రీ/ శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్), జి. చిన్నారెడ్డి (వనపర్తి), జి.కుతూహలమ్మ (వేపంజరి), నాదెండ్ల మనోహర్ (తెనాలి), డి.కె.అరుణ (గద్వాల్ )- గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయంచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) నాబార్డు నిధులతో రాష్ట్రంలో శాశ్వత పాఠశాల భవనాలను నిర్మించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, గుర్తించిన పాఠశాలల సంఖ్య ఎంత ?

ఇ) ఎప్పటిలోగా నిర్మాణాన్ని ప్రారంభించి పూర్తి చేస్తారు.

**పాఠశాల విద్యాశాఖ మంత్రి ( శ్రీమతి ఎస్.రాజ్యలక్ష్మి ):**

అ) అవునండి.

ఆ) ఈకార్యక్రమంలో 1176 ఉన్నత పాఠశాలలను చేర్చడమయింది.

ఇ) 2006, ఫిబ్రవరి నెల నుండి నిర్మాణం పనిని ప్రారంభించడమవుతుంది. 3 సంవత్సరాలలో ఈ మొత్తం కార్యక్రమాన్ని పూరి చేయడమవుతుంది.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి :- అధ్యక్షా, నాబార్డు నిధులతో ప్రభుత్వ పాఠశాల భవనాలను నిర్మించడం హర్షించతగ్గ విషయం. సరైన వసతులు లేక, శ్యానిటేషన్ సమస్యలతో చాలా మంది విద్యార్థినులు పాఠశాలలకు రాకుండా మానేస్తున్నారని సర్వేలో వెల్లడించడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో అప్పర్ ప్రయిమరీ స్కూల్స్‌ని జిల్లాపరిషత్ హై స్కూల్స్‌గా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. కానీ వాటికి తగినట్లు అదనపు క్లాస్ రూమ్స్‌ని, టీచర్స్ తదితర వసతులను కల్పించకపోవడం వల్ల చాలా దారుణమైన పరిస్థితులు చాలా పాఠశాలల్లో ఉన్నాయి. మౌలిక సదుపాయాలను కల్పన కొరతతో అవి ఉన్నాయి. నాబార్డు నిధులతో కంప్యూటర్ రూమ్స్, ల్యాబొరెటరీ రూమ్స్, అడీషనల్ రూమ్స్, హెడ్‌మాస్టర్ రూమ్, క్లాస్ రూమ్స్ లైబ్రరీ రూమ్స్ వంటివి నిర్మించాలని తలపెట్టిన విషయం వాస్తవమేనా అని అడుగుతున్నాను.

మంత్రిగారు మాట్లాడుతూ, 1176 ఉన్నత పాఠశాలలను ఈ కార్యక్రమంలో చేర్చడం జరిగిందని చెప్పడం జరిగింది. దీని కోసం ఎంత నిధులను కేటాయించారు. ఒక్కో స్కూల్‌కి ఎంత నిదులు కేటాయించారు. ఈ పథకం ద్వారా ఎన్ని స్కూల్స్‌ని, ఏ బేసిస్‌పై ఎంపిక చేయడం జరిగింది. ఎవరి ద్వారా ప్రపోజల్స్ తెప్పించుకొన్నారని అడుగుతున్నాను. మన రాష్ట్రంలో ఉన్నత పాఠశాలల సంఖ్య ఎంత. 1176 స్కూల్స్‌ని మాత్రమే తీసుకోవడం జరిగిందన్నారు. ఇంకా ఏమైనా స్కూల్స్ మిగిలిపోతున్నాయని అడుగుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి :- అధ్యక్షా, రాష్ట్రంలో మొత్తం 29,858 గదుల అవసరం ఉంది. వాటి నిర్మాణం రూ. 746 కోట్ల అవసరమౌతాయి. టాయిలెట్స్, మంచినీరు, ఇతర సదుపాయాలకు రూ. 1888 కోట్ల అవసరం ఉంది. నిధుల కొరత కారణంగా గత 30 సంవత్సరాలుగా ప్రభుత్వం హై స్కూల్స్‌ని పట్టించుకోలేదు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఆర్.ఐ.డి.ఎఫ్. నిధులను సేకరించి వచ్చే మూడు సంవత్సరాల్లో 4531 తరగతి గదుల నిర్మాణం చేపట్టాలని సంకల్పించడం జరిగింది. రాష్ట్రంలో ఈ రోజు చాలా హై స్కూళ్లలో తరగతి గదుల కొరత ఉన్న మాట వాస్తవమే. ఒకే పర్యాయం ఈ కొరతను తీర్చడం సాధ్యం కాదు. దశల వారిగా ఈ విషయం పరిశీలించడం జరుగుతోంది.
ఉ.10.40

చాలా మంది గౌరవ సభ్యులు తమ ప్రాంతాలలో హైస్కూల్సు పరిస్థితి బాగాలేదని కొత్త తరగతి గదుల నిర్మాణం అవసరం వుందని నా దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ విషయాన్ని తప్పకుండా పరిశీలించడం జరుగుతుందని మీ ద్వారా వారికి తెలియచేస్తున్నాను. ఈ రోజు హైద్రాబాదు జిల్లాను మినహాయించి మిగిలిన 22 జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో ఉన్న 1176 ఉన్నత పాఠశాలల్లో 4531 తరగతి గదులతోబాటుగా సైన్సు, కంప్యూటర్ ల్యాబ్, టాయిలెట్సు మంచి నీటి సౌకర్యాన్ని కల్గించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో మొదలైన ఈ కార్యక్రమాన్ని రాబోవు 3 సంవత్సరాల కాలంలో పూర్తి చేయడం జరుగుతుందని మీ ద్వారా తెలియచేస్తున్నాను. ఇందుకోసం ఆర్ఐడిఎఫ్ 11 నాబార్డు నిధులు నుంచి 302.99 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుంది. ఆర్ఐడిఎఫ్ క్రింద తరగతి గదుల నిర్మాణానికి, కాని ఇప్పటికే కొన్ని జిల్లాలో టెండర్సు పిలవడం జరిగింది. ఇందులో తూర్పు గోదావరి జిల్లాలో 16 పనులు, గుంటూరు జిల్లాలో 18 పనులు, కృష్ణా జిల్లాలో 17 పనులు, కర్నూలు జిల్లాలో 33 పనులు, పశ్చిమ గోదావరి జిల్లాలో 32 పనులకు టెండర్లు పిలవడం జరిగింది. త్వరలోనే ఈ టెండర్సు ఖరారుచేసి నిర్మాణపు పనులు ప్రారంభిస్తారని మీ ద్వారా తెలియచేస్తున్నాను. అలాగే ఈ ఆర్ఐడిఎఫ్ పనులు చేపట్టడానికి గాను పాఠశాలలను ఎంపిక చేసేందుకు జిల్లా కలక్టర్సు కొన్ని ప్రాధాన్యతలను పాటించారు. అవి మొట్టమొదటగా పక్కా భవనాలు లేనటువంటి బాలికల ఉన్నతపాఠశాలలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. (2) బాలికల సంఖ్య ఎక్కువగా వుండి తరగతి గదులు తక్కువగా ఉన్న పాఠశాలలకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది. (3) విద్యార్థులకు ఉపాధ్యాయులు ఎక్కువగా వుండి తగినంత వసతి సౌకర్యాలు లేనిఅటువంటి ఉన్నత పాఠశాలలను పరిగణలోకి తీసుకోవడం

జరుగుతుంది. అంతేకాకుండా జిల్లాల వారిగా ఈరోజు నాబార్డు నిధుల కేటాయింపుల వివరాలు కూడా నా దగ్గర ఉన్నాయి. ఇవి అన్ని కూడా నేను మీ అనుమతితో సభ్యులకు సర్క్యులేట్ చేస్తాను. పూర్తి సమాచారం వున్నది, చాలా సమయం పడుతుంది.

మిస్టర్ స్పీకర్: మీరు మెంబర్సుకు సర్క్యులేట్ చేయండి.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, నేను పంపిస్తాను.

శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ 759 కోట్ల రూపాయలు అవసరం వుందని చెప్పారు. నాబార్డు క్రింద 302.99 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం జరిగిందని చెబుతున్నారు. కాబట్టి మిగిలిన స్కూల్సులో ఏ విధంగా ఈసమస్యను తీర్చడం జరుగుతుందని చెప్పి నే ను అడుగుతున్నాను. ఈ సంవత్సరం నాబార్డు కొన్ని స్కూల్సుని మాత్రమే తీసుకోవడం జరిగింది. మిగిలిన స్కూల్సుని ఎప్పటిలోగా పూర్తి చేస్తారని అడుగుతున్నాను. ప్రపోజల్సుని కలక్టరు ద్వారా తీసుకురావడం జరుగుతుంది. కలక్టర్సు తోబాటు అక్కడ ఉన్నటువంటి ప్రజాప్రతినిధులు అంతా వాళ్లను సంప్రదించి తీసుకొన్నట్లయితే మేము గ్రామాల్లోకి వెళుతున్నపుడు మాకు ఎదురైనటువంటి సమస్యలు దృష్టిలో పెట్టుకొని కేటాయించడానికి అవకాశం వుంటుంది కాబట్టి ఆ విధంగా చేయలని మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా జిల్లాల వారిగా ఎన్ని స్కూల్సు ఇచ్చారో ఆ లిస్టుని సర్క్యులేట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి: అధ్యక్షా, నేను మొదటే చెప్పాను తరగతి గదులు అవసరం చాల వుందని, అయితే 30 సంవత్సరాలు దీని గురించి నిర్లక్ష్యం చేశాము. ఈ సంవత్సరం దీని మీద శ్రద్ధ పెట్టి ఈ నాబార్డు నిధుల ద్వారా 302 కోట్ల రూపాయలు తో పనులు ప్రారంబించడం జరుగుతుంది. ఆర్థిక వెసులుబాటు ప్రకారం కొత్త తరగతి గదుల నిర్మాణం ఇతర సదుపాయాలను త్వరలో కల్పించడం జరుగుతుందని మీ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను. అలా జిల్లాల వారిగా ఎంత అవసరం వుందో, స్కూలుకు ఎంత శాంక్షన్ అయినదో అవి అన్ని నా దగ్గర పూర్తి వివరాలు ఉన్నాయి. మీ అనుమతితో వారి అందరికి సర్క్యులేట్ చేయడం జరుగుతుంది.

## శ్రీపాద సాగర్ ప్రాజెక్టు అంచనా వ్యయం

ప్రశ్న నెం .110(5324 )

సర్వశ్రీ ఎస్. మారుతి (చొప్పదండి), సిహెచ్.రాజేశ్వరరావు, టి.దేవేందర్‌గౌడ్ (మేడ్చల్), వి.నరేందర్‌రెడ్డి (మహబూబాబాద్), నాగం జనార్దనరెడ్డి (నాగర్‌కర్నూల్) – గౌరవనీయులైన భారీ మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఇంటర్‌నెట్‌లో ఈ-ప్రొక్యూర్‌మెంటు బహిరంగ టెండరు విధానం ద్వారా శ్రీపాదసాగర్ ప్రాజెక్టు 2వ దశకు సంబంధించిన అంచనా వ్యయాన్ని రూ.1166 కోట్లుగా చూపిన విషయం వాస్తవమేనా;

ఆ)	అయితే, అంచనా వ్యయాన్ని రూ. 1737 కోట్లకు పెంచడానికి గల కారణాలు ఏమిటి?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి ( శ్రీ పొన్నాల లక్ష్మయ్య):**

అ)	లేదండీ.

ఆ)	సింగిల్ పైపుతో 6.5 టిఎంసి నీటిని తోడిపోయడం ద్వారా 1.36 లక్షల ఎకరాలకు సాగునీటి సామర్ధ్యాన్ని అందించడం కోసం ప్రారంభంలో రూ.935 కోట్లకు అంచనాను తయారు చేయడమయింది. ప్రజాప్రతినిధుల నుండి అందిన విజ్ఞప్తులను పురస్కరించుకొని, భూమి వ్యయంతో సహా 2 పైపులతో 12 టిఎంసిల నీటిని తోడిపోయడం ద్వారా కరీంనగర్ జిల్లాలోని సాధ్యమైనంత విస్తీర్ణం మేరకు ఎగువ ప్రాంతాలలోని భూములకు వర్తింపజేయడం ద్వారా 2.00 లక్షల ఎకరాలను ఏర్పాటు చేయడం కోసం అంతిమంగా రూ.1757.18 కోట్లకు అంచనాను తయారు చేయడమయింది. టెండర్లను ఆహ్వానించి, ఈ విలువ ఆధారంగా మాత్రమే ఖరారు చేయడమయింది అంతర్గత బెంచి మార్కులో ఎటువంటి పెరుగుదల లేదు.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: అధ్యక్షా, మా క్వొశ్చన్‌కు వాళ్లు కొన్ని విషయాలలో జవాబు చెప్పాలి అదే విధంగా ఫైనాన్సు మంత్రిగారు కూడా వింటే బాగుంటుంది. ఎందుకంటే నిన్న మేము చూశాము బ్రహ్మాండంగా 10 వేల కోట్ల రూపాయలు మేము ఇచ్చినాము. అపర భగీరథులు అని చెప్పి ఈ 10 వేల కోట్లు రూపాయలు ఎటుపోతావున్నాయి, ఏ విధంగా పోతున్నాయో ఒకసారి వాళ్లు కూడా వింటే బాగుంటుందని చెప్పి ఫైనాన్సు మంత్రిగారిని కూడా రిక్వెస్టు చేస్తున్నాను. ఈ యొక్క శ్రీపాదసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్సు ఫేజ్ 11 లోపల టెండర్సు కాల్ చేసి వాళ్లు 14వ తారీఖున టెండర్సు రిసీవ్ చేసుకున్నారు. ఇంటర్నల్ బెంచి మార్కు అని చెప్పి దానికి మొత్తం 1344 కోట్ల రూపాయలు ఇంటర్నల్ బెంచి మార్క్ క్రింద ఇంటర్‌నెట్‌లో పెట్టినారు. ఇంకా ఇంటర్‌నెట్‌లో టెండరు ఫారాలు ఏ విధంగా వున్నాయి? ఇంటర్నెట్ బెంచి మార్కుకు సంబంధించి పర్టిక్యులర్స్ 1344 కోట్ల రూపాయలు కూడా ఉన్నది. దానిపైన టోటల్ డీటైల్స్ ఇచ్చారు. ఏ వర్కులో ఏ విధంగా ఈయొక్క 1344 కోట్ల రూపాయలు వచ్చింది చెప్పారు, చెప్పిన తరువాత మళ్లీ వెంటనే దానిని ఛేంజి చేశారు. దానికి కారణం ఏమిటి అంటే 17వ తారీఖు నాడు ఇఇ, ఎస్.ఇ.కి ఒక లెటరు వ్రాస్తూ ఈ విధంగా సి.ఇ.గారు నాతో మాట్లాడినారు టెలిఫోన్‌లో 4.30 గంటలకు మాట్లాడినారని టైమ్ కూడా మెన్షన్ చేశారు. ఐబిఎం ఎస్టిమేట్ కాస్టులో వాళ్లు 1737 కోట్ల రూపాయలకు పెంచమని చెప్పారని ఆ విధంగా మీరు పెట్టాలని చెప్పి వాళ్లు ఒక లెటరు రాస్తారు. 18వ తారీఖునాడు వెంటనే దానిని 1344కోట్ల రూపాయలు ఉన్న ఎస్టిమేటెడ్ కాస్టులో అదే వర్కు, అదే పనికి 1737 కోట్ల రూపాయలు ఉన్నట్టుగా దానిని సవరించారు. సవరించేసి టెండర్సు ఓపెన్ చేశారు. టెండర్సు ఓపెన్ చేసి ఆ టెండర్సు యాక్సెప్టు చేసి 1737 కోట్ల రూపాయలకి యాక్సెప్టు చేసుకుంటూ 31వ తారీఖున వెంటనే అగ్రిమెంటుకు ఎంటర్ అయిపోయినారు. మరునాడు 42 కోట్లరూపాయలు అడ్వాన్సు కూడా ఇచ్చివేశారు. ఈ నాడు మేము అన్ని చాలా జాగ్రత్తగా చేస్తున్నాము, చాలా బ్రహ్మాండంగా చేస్తున్నామని చెబుతూవుంటే ఒకేఒక టెండరులో 3 రోజుల్లో 381 కోట్ల రూపాయలకు పెంచివేసి మరి ఏ విధంగా ఇచ్చినారో మంత్రిగారు మనకు చెప్పాలని చెప్పి నేను రిక్వెస్టు చేస్తున్నాను. మినిస్టర్ రిప్లయి చూస్తె ఒక విషయం చెప్పారు. లాస్టు వర్డ్సు ఏమి అన్నారు అంటే There is no increase in the internal bench mark. తమరి దగ్గర వున్నది. ఇన్‌క్రీజ్ లేదు అని అంటూ మీరు నెట్‌లో పెట్టిన దానికి అది కూడా సి.ఇ.గారు రాసినటువంటి ఒక లెటరు కాపీ మా దగ్గర వున్నది. దానిని ఎట్లా ఇన్‌క్రీజ్ చేయమని చెప్పారో వారు చెప్పినారు. వెంటనే మరునాడు దానిని 1737 కోట్ల రూపాయలు క్రింద మార్చి వేసినారు. ఈవెన్ టెండర్సు యాక్సెప్టు చేసేసి అంటే దీని ప్రకారంగాస్పష్టంగా అర్థం అవుతుంది ఏమంటే ఎవరైతే కాంట్రాక్టరుగారు వాళ్లు ఏవిధంగా అయితే ఎస్టిమేట్ కోడ్ వాళ్లు టెండరులో చేస్తారో, వాళ్లు వీళ్లకు కాపి పంపించినారు. మీ యొక్క ఇంటర్నల్ బెంచిమార్కును ఇదే పద్ధతిలో పెట్టుకోండి అంటూ వాళ్లు కాపీ పంపించారు. తరువాత

దాని ప్రకారం ఇంటర్నల్ బెంచి మార్క్ చేసి మళ్లీ రేపు ఏదన్నా క్వొశ్చన్ వేస్తారు, ఏదైనా గొడవ అయిపోతుందని చెప్పి ఇంటర్నల్ బెంచి మార్క్ ఒకే ఒక రాత్రి, ఒ.కే. మీరు చెప్పండి. జవాబు చెప్పిన తరువాత ఎట్లా సమర్ధించుకుంటారో?
ఉ.10.50

SRI PONNALA LAXMAIAH: Sir, I will narrate the sequence of events. అధ్యక్షా, ఆరోపణలు చేయటం చాలా సులభం. 01-01-05 నాడు 1,36,000 ఎకరాల కోసం స్టేజ్-2, ఫేజ్-1కు రూ.935 కోట్లతో లైన్ ఎస్టిమేట్స్ ఏర్పాటుచేయటం జరిగింది. 19-01-2005 నాడు, అంటే 18 రోజుల తరువాత ఈ 1,36,000 ఎకరాల కోసం మాత్రమే టెండర్ ప్రక్రియ ప్రారంభమైనది. టెండర్ నోటీసు ఇ-ప్రొక్యూర్‌మెంట్ నంబర్.4లో ఇచ్చారు. ప్రజాప్రతినిధుల కోరికమేరకు ఈ టెండర్స్ పిలిచిన తరువాత 2 లక్షల ఎకరాలకు సాగునీరు కావాలన్నదానిపై నిర్ణయం తీసుకోబడింది. 1,36,000 ఎకరాలనుండి 2 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించేవిధంగా సవరిస్తూ టెండర్ ప్రక్రియను ఫిబ్రవరి 1, 2005 నాడు ఎమండ్‌మెంట్ ఇవ్వటం జరిగింది. 19-01-2005 నాడు ఇచ్చిన టెండర్ ప్రాసెస్‌కు ఈ ఎమండ్‌మెంట్‌ను ఫిబ్రవరి 1, 2005 నాడు ఇచ్చారు. ఇది 2 లక్షల ఎకరాలకు అయినది కాబట్టి 12 మార్చ్, 2005 నాడు ఈ లైన్ ఎస్టిమేట్స్ ఎస్.ఇ., శ్రీపాదసాగర్ ప్రాజెక్ట్, మంచిర్యాల, he submitted an estimate of Rs.1757.18 crores. This is on 12 th March. 12 టి.ఎమ్.సి.ల నీటిని రెండు పైపులద్వారా ఇచ్చే ఏర్పాటు ఉంటేనే 2 లక్షల ఎకరాలకు నీరందుతుందనే దానిపై ప్రభుత్వానికి సబ్‌మిట్‌చేస్తే గవర్నమెంట్ అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ 13వ తేదీ నాడు ఇవ్వటం జరిగింది. The reason for increase of irrigation potential from 1.6 to 2 lakh acres, system capacity from 11 cumecs to 38 cumecs and due to increase of pipe lines and other things - ఈ మూడు కారణాలవలన 2 లక్షల ఎకరాలకు నీరు అందుతుంది. The bids were received on 14th March. ఈ 2 లక్షల ఎకరాలకు సంబంధించిన దానిపై 12th, 13th March నాడు లైన్ ఎస్టిమేట్స్‌వేస్తే 14వ తేది 4 గంటలకు బిడ్స్ రిసీవ్ చేసుకోవటం జరిగింది. Technical bids were opened on 15th March, 4 pm. ఆనాడు టెక్నికల్ బిడ్స్ ఓపెన్ చేసిన తరువాత ప్రైస్ బిడ్స్ ఓపెన్ చేయకముందు, బెంచ్ మార్క్ వేల్యూ కంప్యూటర్‌లో ఉంచాలి. By mistake, as against Rs.1757.18 crores, S.E. had entered Rs.1344.50 crores on the Net. Immediately at 4.06 S.E. had uploaded the IBM value at 1344.50 crores on 15th March 4 గంటల 6 నిమిషాలక 10 సెకండ్లకు రూ.1344 కోట్లు తప్పుగా ఎంటర్ చేశారు. This is as against Rs.1754 crores. వెంటనే తన తప్పును గుర్తించి ప్రజలకు సి-1 ఇండియా ఎలక్ట్రానిక్ ప్రొక్యూర్‌మెంట్ సంస్థవారికి వెంటనే తెలియచేశారు. The correct value will be uploaded soon after the receipt from the Consultant అని నిర్ధారించారు. After receiving the same from the Consultant on 18th March, అంటే వారికి వ్రాసి సిస్టమ్‌లో చేసిన తరువాత, పర్మిషన్ తీసుకున్న తరువాత, పాస్‌వర్డ్ అంతా కంప్యూటర్ లాంగ్వేజ్‌లో ఉంటుంది కాబట్టి అదంతా చేసిన తరువాత on 18th March he uploaded as Rs.1725.50 crores. ఇది ఇంటర్నల్ బెంచ్ మార్క్ వేల్యూ. The estimate was Rs.1757.18 crores. దాంట్లో రూ.31.68 కోట్లు భూసేకరణకు సంబంధించిన డబ్బును తగ్గించి రూ.1725.50 కోట్ల బెంచ్ మార్క్‌ను మార్చ్ 18వ తేదీన ఎంటర్ చేశారు. ప్రైస్ బిడ్స్ మార్చ్ 23, నాలుగు గంటలకు ఓపెన్‌చేశారు. That estimate Rs.1725.50 crores is the price bid as against Rs.1757.18 crores. ఇవి ఈరకంగా ఉన్నాయి. దీనిపై ఎస్.ఇ. పొరపాటు చేశారు కాబట్టి వెంటనే డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీ చేయించాము. Mr. Rajasekhar, IAS, Director, Godavari Basin has enquired into this. ఇది పొరపాటని గుర్తించి వెంటనే అతనిని ఆ పొజిషన్‌నుండి తప్పించి డిసిప్లినరీ ప్రొసీడింగ్స్ కూడా చేపట్టబడ్డాయి. That disciplinary proceedings are in process.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: మినిస్టర్‌గారు ఒక విషయం చెబుతున్నారు. మొత్తం ఆయకట్టు 1,36,000 ఎకరాలనుండి 2 లక్షల ఎకరాలకు పబ్లిక్‌నుండి రిప్రజెంటేషన్స్ వచ్చినందుకు మార్చటంవలన ఆ కెపాసిటి పెంచటంవలన ఈనాడు ఈ బిడ్స్ మార్చటం జరిగిందని చెప్పటానికి ప్రయత్నంచేస్తున్నారు. దీనిని పెట్టేప్పుడే 2 లక్షల ఎకరాలని స్పష్టంగా మెన్షన్‌చేశారు. రెండవ విషయం ఏమంటే రూ.1344 కోట్లకు సంబంధించి మినిస్టర్‌గారు ఏమి చెబుతున్నారంటే మాయొక్క ఎస్.ఇ.గారు తప్పుగా ఎంటర్‌చేశారు, రూ.1700 కోట్లకు బదులుగా రూ.1300 కోట్లు అని పెట్టారని చెబుతున్నారు. అధ్యక్షా, ఒకవేళ టైపింగ్ మిస్టేక్,

తొందరపాటువల్ల ఫిగర్ మర్చబడి ఉంటే దాన్ని మేము కూడా అర్థంచేసుకోగలిగేవారము. రూ.1344 కోట్లు మొదట్లో వీరు ఎస్టిమేట్ కాస్ట్‌గా పెట్టారో దానికి డీటెయిలింగ్ కూడా ఇచ్చారు. ఏ వర్క్‌కు ఎంత అవుతుంది, పంప్ హౌస్‌కు ఎంత, మిసిలేనియస్‌కు ఎంత, క్రాస్ డోర్స్‌కు ఎంత, ఎక్స్‌కవేషన్‌కు ఎంత, సైట్ క్లియరెన్స్‌కు ఎంత అనే డీటెయిల్స్ చెబుతూ టోటల్‌గా రూ.1344 కోట్లని ఇచ్చారు. డీటెయిల్స్ లేకుండా ఫిగర్స్ తప్పుపడి ఉంటే ఇదేదో పొరపాటున ఫిగర్స్ తప్పుపడ్డాయని చెప్పటానికి వీలుంటుంది. ఆవిధంగా కాకుండా ఇంత డీటెయిల్డ్‌గా ఎస్టిమేట్స్ అన్నీ ఉన్నాయి. ఇంటర్నల్ బెంచ్ మార్క్‌కు కావలసిన ఎస్టిమేట్స్ చాలా డీటెయిల్డ్‌గా ఉన్నాయి. 2 లక్షల ఎకరాలకు సంబంధించిన ఎస్టిమేట్ ఇది. దానిని మరలా మార్చిన తరువాత డీటెయిలింగ్ మరలా ఇచ్చారు. రూ.1757 కోట్లకు మార్చినప్పుడు ఆ డీటెయిలింగ్ కూడా ఇచ్చారు. దానికి, దీనికి డిఫరెన్షియేషన్ కూడా నేను చూపిస్తాను. వారేమి చెబుతున్నారంటే పంప్‌హౌస్‌కు అక్కడ రూ.17 కోట్లు ఉంటే ఇక్కడకు వచ్చేసరికి రూ.40 కోట్లకు మార్చారు. అక్కడ ఉన్న హెడ్స్‌వారీగా అన్నింటినీ మార్చారు. వీరేమో అసలు రూ.1344 కోట్లు టెండర్ ఇచ్చేప్పుడు మా ఎస్.ఇ.గారు పొరపాటున వేశారని అంటున్నారు. రూ.1344 కోట్లకు ఎట్లా నిర్ణయానికి వచ్చారనే పర్టిక్యులర్స్ అన్నీ డీటెయిల్డ్‌గా ఇక్కడ ఉంటే అదే పర్టిక్యులర్స్‌ను రూ.1700 కోట్లకు మార్చేప్పుడు ఈచ్ హెడ్‌వారీగా, ఒకాసారి నాళా క్లియరెన్స్‌కు, రోడ్లు వేయటానికి అక్కడ రూ.10 కోట్లు ఉంటే రూ.16 కోట్లు వేశారు. అదేవిధంగా సైట్ డెవలప్‌మెంట్ కోసం రూ.141 కోట్లు వేశారు. ఈవిధంగా ఇంత డీటెయిల్డ్‌గా ఇచ్చి, మీరు రూ.1300 కోట్లకు ఇచ్చేప్పుడు డీటెయిల్డ్‌గా ప్రతి వర్క్‌కు, ఏ వర్క్‌కు ఎంత అనే డీటెయిల్స్ ఇచ్చి ఇప్పుడు పొరపాటు అయిపోయింది, అదేదో పొరపాటున వేశారు, దానిని సవరిస్తున్నామని చెప్పటం ఏవిధంగా సబబు? పట్టపగలు దోపిడిచేస్తూ రూ.391 కోట్లు తేడా చూపిస్తున్నారంటే అసలు డిపార్ట్‌మెంట్‌ను వీరు నడుపుతున్నారా, కాంట్రాక్టర్స్ ఎంత క్వోట్ చేయదలచుకుంటే అంత క్వోట్ చేసుకుని ఆ డాక్యుమెంట్స్‌ను వీరికి పంపిస్తే ఇంటర్నల్ బెంచ్ మార్క్స్‌ను ఆ డాక్యుమెంట్స్‌కు అనుగుణంగా మార్చుకుంటున్న మహానుభావులు దీనిని సమర్థించుకోవటానికి ప్రయత్నం చేస్తూ అదేదో పొరపాటైందని అంటున్నారు. పొరపాటు ఎట్లా అవుతుంది? మొత్తం కరస్పాండెన్స్‌కు సంబంధించిన ప్రూఫ్స్ మావద్ద ఉన్నాయి. పొరపాటు కావటానికి ఇంత డీటెయిల్డ్‌గా ఎస్టిమేట్స్ నెట్‌లో పెట్టారు. డీటెయిల్డ్ ఎస్టిమేట్స్‌లో చాలా ఐటమ్స్ ఉన్నాయి. కాలువలు, పంప్ హౌస్‌లు, సైట్ క్లియరెన్స్‌లు ఉన్నాయి. ఏదో ఒకచోట, సైట్ క్లియరెన్స్‌వద్దో, పంప్ హౌస్‌వద్దో రూ.10 కోట్లు లేక రూ.20 కోట్లు డిఫరెన్స్ పొరపాటున వచ్చిందంటే మనం ఒప్పుకోవచ్చు. కాని ఇక్కడ డీటెయిల్స్ ఇచ్చిన తరువాత కూడా రాత్రికి రాత్రే మార్చి రూ.400 కోట్లు పెంచి ఈరోజు పొరపాటు అయిపోయింది, దానిని సరిగా చూసుకోకుండా వేశారు, పొరపాటు చేసిన వ్యక్తిమీద, ఎస్.ఇ. మీద యాక్షన్ తీసుకున్నామంటున్నారు. రూ.400 కోట్లు మిగిలించారా? ఆఫీసర్‌మీద యాక్షన్ తీసుకుంటారు, ఎక్సెస్‌కు తీసుకున్న వారితోనేమో వీరు బ్రహ్మాండంగా ఒకవద్ద కూర్చోబెట్టి వారితో మాట్లాడతారంటే ఎట్లా కుదురుతుంది? ఇది పట్టపగలు దోపిడిచేయటం కాదా?

ఉ.11.00

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, నేను తేదీలవారీగా, క్రోనలాజికల్‌గా చెప్పాను. రు. 1344 కోట్లు అనేది పొరపాటు అనే విషయాన్ని మేము అంగీకరించి చర్య తీసుకున్నామని చాలా స్పష్టంగా చెప్పాను. రు. 1757 కోట్ల అంచనాతో ఏదైతే వుందో, రెండు లక్షల ఎకరాలకు ఏదైతే ఇచ్చామో, అది కూడా హెడ్‌వైజ్ డీటెయిల్స్ ప్రకారం మొత్తం రు. 1757 కోట్లకు వచ్చింది. దిస్ వాజ్ అరైవ్డ్ అట్ ఆన్ ట్వెల్త్ మార్చ్ అధ్యక్షా. థర్టీన్త్ మార్చిన గవర్నమెంటుకు పంపించారు. ఫోర్టీన్త్ మార్చిన ఈ బిడ్స్ క్లోజ్ అయ్యాయి. ఫిఫ్టీన్త్ మార్చ్ ఈజ్ ద ప్రైస్ బిడ్స్ ఓపెనింగ్ అధ్యక్షా. ఆరోజు సాయంకాలం నాలుగు గంటల ఆరు నిమిషాల 15 సెకండ్లకు. ఎస్ ఇ పొరపాటు చేశారని చాలా స్పష్టంగా చెబుతున్నాను. అంటే ఈ క్లోజ్ అనేది ఫిఫ్టీన్త్ నాడు అయివుంటే, లేకపోతే ఆ తరువాత అయివుంటే మీరు చెప్పే దానిలో కొంతవరకు అనుమానాలకు ఆస్కారం వుంటుంది. కాని లక్షా 36 వేల ఎకరాల నుండి రెండు లక్షల ఎకరాలకు ఇదమిత్థంగా పెంచడం వలన దాని పర్యవసానంగా పెంచిన విలువలను వేయడంలో పొరపాటు చేశారు కాబట్టి EIGHTEENTH దానిని సీమెన్ ఇండియాతో సంప్రదించిన తరువాత 18వ తేదీన ప్రైస్ బిడ్ ఓపెన్

చేయకముందే పెట్టిన సంగతి నేను మనవి చేస్తున్నాను. దీనిని ఆసరా చేసుకొని అదేదో రు. 391 కోట్లు పెంచారని, ధనం కాజేస్తున్నారని అనడంలో వాస్తవం లేదు. ఇది యథార్థం కాదు. ఇది ఆరోపణలకు మాత్రమే అక్కరకొస్తుంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు అందరూ వింటున్నారు, వారేమంటున్నారంటే, మేము ఏకరేజ్ పెంచాము కనుక ఎస్టిమేట్స్ మారాయి, పొరపాటు జరిగిందని చెబుతున్నారు. ఏకరేజ్ తక్కువ వున్నప్పుడు కోట్ చేశారని చెబుతున్నారు. ఇంటర్నెట్‌లో పెట్టినటువంటి టెండర్ డాక్యుమెంట్స్ అధ్యక్షా శ్రీపాదసాగర్ స్టేజ్ టు మరియు స్టేజ్ వన్ వీటికి సంబంధించిన డాక్యుమెంట్స్ టు ఇరిగేట్ టు ల్యాక్ ఏకర్స్ అప్‌ల్యాండ్ ఏరియా ఆఫ్ కరీంనగర్ డిస్ట్రిక్ట్ తరువాత సార్ క్లియర్‌గా ఈ రు. 1344 కోట్లు రెండు లక్షల ఎకరాలను ఇరిగేట్ చేయడానికి టెండర్ అనేది క్లియర్‌గా ఇందులో మెన్షన్ వుంది. ఇది తప్పా? చెప్పమనండి. మళ్లీ రెండు లక్షల ఎకరాలకు రు. 1757 కోట్లకు మార్చినప్పుడు అప్పుడు అదే సేమ్ స్కీమ్ కోసమని చెప్పి టు ఇరిగేట్ టు ల్యాక్ ఏకర్స్ ఇన్ అప్‌ల్యాండ్ ఏరియాస్ ఆఫ్ కరీంనగర్ డిస్ట్రిక్ట్ అని చెప్పారు. ఇది ఎట్లా అధ్యక్షా? మీకు తెలియకుండా ఎట్లా సాధ్యమవుతుంది? ఒకవేళ మీరు లక్షా 36 వేల ఎకరాలకు బదులుగా రెండు లక్షలకు మార్చినప్పుడు ఈ కాస్ట్ పెరిగిందని చెబుతున్నారు. మరి రు. 1344 కోట్లకు ఇచ్చిన టెండర్ డాక్యుమెంట్‌లో క్లియర్ కట్‌గా రెండు లక్షల ఎకరాలకు అని చెప్పడం జరిగింది. అదే కరీంనగర్ డిస్ట్రిక్ట్‌కు చెందిన అదే ప్రాజెక్టుకు రు. 1757 కోట్లు అని పెట్టబడింది. అదే ప్రాజెక్టుకు..... ఇది ఎట్లా సాధ్యం సార్?.....

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, లక్షా 36 వేల ఎకరాలకు హెడ్‌వైజ్ ఇచ్చిన ఫిగర్ రు. 1344 కోట్ల 50 లక్షలు. రెండు లక్షల ఎకరాలకు హెడ్‌వైజ్ ఇచ్చిన ఫిగర్ రు. 1757 కోట్లకు ఇచ్చారు. నేను స్పష్టంగా చెబుతున్నాను. ఇందులో ఏమీ తేడా లేదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః జనార్ధన రెడ్డి గారూ, Government has given its reply.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి మళ్లీ అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః దేవేందర్ గౌడ్ గారూ, Government has given its reply. ఇప్పుడు మీరు అడిగిన అంశాలపై ఏ విధంగా ఛేంజ్ అయ్యిందనేది మినిస్టర్ గారు చెప్పారు. దీసీజ్ ది క్వశ్చన్ అవర్..... మీరు క్వశ్చన్ అవర్‌లో సుదీర్ఘంగా చర్చ అంటే ఇట్ విల్ బి difficult. మీరు అడిగిన వాటికి మినిస్టర్ గారు సమాధానం ఇచ్చారు. ఈ రోజు బడ్జెట్ డిమాండ్స్‌పై చర్చ వుంది కాబట్టి అప్పుడు డీటెయిల్‌గా చర్చించవచ్చు. Anything details if you want, ఈ రోజే బడ్జెట్ డిమాండ్లపై చర్చ వుంది కాబట్టి you can take it up in that or if you want to register your protest, it is upto you.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః స్పీకర్ సర్, ఏవిధంగా మనలను తప్పుదోవ పట్టిస్తున్నారో చూడండి అధ్యక్షా, వారు జవాబు ఏమి చెబుతున్నారు అధ్యక్షా? లక్షా 36 వేల ఎకరాలకు సంబంధించి వారు జవాబులో ఏమి చెబుతున్నారంటే రు. 935 కోట్లు అంటున్నారు. ఈ లక్షా 36 వేల ఎకరాలకు సంబంధించి మనకు కావలసిన ఫెసిలిటీస్ కోసం ఖర్చు చేయడానికి రు. 935 కోట్లకు చేశామని చెబుతున్నారు. ఇంకొక జవాబులో ఏమి చెప్పారు అధ్యక్షా? ఈ లక్షా 36 వేల ఎకరాలకు సంబంధించి దానికే రు. 1344 కోట్లు అయిందని చెప్పి తరువాతేమో రెండు లక్షల ఎకరాలకు పెంచడం వల్ల దానిని రు. 1757 కోట్లకు చేశామని చెప్పారు. ఈ విధంగా కాంట్రడిక్టరీగా ఒకవైపు జవాబులో చెప్పారు. ఈ రు. 1344 కోట్లకు సంబంధించి డీటెయిలింగ్ మా దగ్గర వుందని చెప్పగానే దానిని లక్షా 36 వేల ఎకరాలకు చేశామని మాట మార్చారు. ఈ రోజు ఒక లక్షా 36 వేల ఎకరాలు కాదండీ టెండర్ డాక్యుమెంట్‌లో క్లియర్‌కట్‌గా రెండు లక్షల ఎకరాలకు అని మెన్షన్ చేయబడ్డది, ఆరెండు లక్షల ఎకరాలకే రు. 1344 కోట్లు అని

చెప్పి ఈచ్ వర్క్‌వైజ్ డీటెయిలింగ్ ఇచ్చారు, ఆ తరువాత ఇక్కడ కాంట్రాక్టర్‌గా రు.1757 కోట్లకు కోట్ చేశారు కనుక ఇది చాలా ఎక్కువగా వుంది కాబట్టి బయట పడుతుందన్న ఉద్దేశంతో ఆ సి.ఇ.కి చెప్పి ఆ కాంట్రాక్టర్‌కు అనుకూలంగా ఇంటర్నల్ బెంచ్ మార్క్ మార్చేశారు. ఇది వాస్తవం అధ్యక్షా వీటికి సంబంధించిన డాక్యుమెంట్స్ అన్నీ మా దగ్గర వున్నాయి. కాదని చెప్పి వారు ఆర్గ్యుమెంట్స్ చేస్తుంటే మీరు ఏ విధంగా ఒప్పుకుంటారు? చెప్పండి సార్.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: సార్, డేట్‌వైజ్‌గా, హెడ్‌వైజ్‌గా క్రోనలాజికల్‌గా ఈవెంట్స్ అన్నీఈహౌస్‌కు చెప్పాను. దానిని అనవసరంగా రచ్చకీడ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇది మేము చేసే ప్రాజెక్టులను అడ్డుకోవాలనే ప్రయత్నం తప్ప, బురద చల్లే ప్రయత్నం తప్ప ఇంకొకటి కాదు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్: ఇఫ్ యు వాంట్ ఎ డీటెయిల్డ్ discussion ఈ రోజే బడ్జెట్ డిమాండ్స్ వున్నాయి. యు కెన్ టేకిట్ అప్ in Demands. క్వశ్చన్ అవర్‌లో ఒక ప్రశ్న ఐదు నిమిషాలు లేక పది నిమిషాల పాటు నడుస్తుంది. కాని ఈచ్ డే ఒక ప్రశ్నకుఅర గంట లేక గంట సేపు తీసుకుంటే ఎట్లా? ఈ రోజే బడ్జెట్ డిమాండ్స్‌పై చర్చ వుంది కదా అప్పుడు డీటెయిల్డ్‌గా మాట్లాడండి.... ఐ యాం సారీ. I cannot convert Question Hour into Debate. మీ కోరిక మేరకే బడ్జెట్ డిమాండ్స్ కు సంబంధించిన చర్చ విషయంలో ఇరిగేషన్ డిమాండ్స్ మొదటే పెట్టడం జరిగింది. అప్పుడు మీరు డీటెయిల్డ్‌గా మాట్లాడండి..... దట్సినఫ్. ఐ యాం సారీ

ఉ.11.10

మిస్టర్ స్పీకర్ : దేవేందర్‌గౌడ్ గారూ, ఇది క్వశ్చన్ అవర్ . మీరు మీ ఇష్యూను రెయిజ్ చేశారు, గవర్నమెంటు వారి దగ్గర వున్న సమాచారాన్ని మీకు అందజేశారు. But you have not satisfied with that. Today itself we are moving Irrigation Demands. In that, you are well entitled to take up all these issues. You can speak in detail. If you want to register your protest, you can.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, ఇది బాధ్యత గల హౌస్. రూ. 400 కోట్లు దుర్వినియోగం అయిందని మేము రుజువులతో సహా చాలా స్పెసిఫిక్‌గా చెప్పాం . ఛాలెంజింగ్‌గా చెబుతున్నాం, దానికి సంబంధించిన వివరాలను డాక్యుమెంట్స్‌తో సహా ప్రొడ్యూస్ చేస్తున్నాం . ఈరోజు జరిగిన సీక్వెన్సీ కూడా ..........

MR. SPEAKER : You have already narrated the issue. వివరంగా చర్చించడాని వీలుందని చెప్పాను. షార్ట్ నోటీసు క్వశ్చన్స్ వున్నాయి, వాటిని కూడా టేకప్ చేయాలి కదా!

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, రూ. 1344 కోట్లతో కంప్లీట్ కావలసిన ప్రాజెక్టు కాస్ట్‌ను వీళ్లు రూ. 1737 కోట్లకు పెంచారు. దానికి సంబంధించిన పూర్తి వివరాలు మాదగ్గర వున్నాయి. కాని రూ. 1344 కోట్లేనని వీళ్లు బుకాయిస్తున్నారు. రెండు లక్షల ఎకరాలకు నీరందించేందుకు సంబంధించిన ఖర్చు రూ. 1344 కోట్లు అని మెన్షన్ చేయబడింది ఆ డాక్యు మెంటులో . ఆ డీటెయిల్స్ కూడా వున్నాయి. అదే రెండు లక్షల ఎకరాలకు నీరందించడానికి అయ్యే ఖర్చును రూ. 1737 కోట్లకు పెంచి, ఇమ్మీడియేట్‌గా హైదరాబాదులో వీళ్లంతా మాట్లాడుకుని తర్వాత అక్కడకి ఇన్ఫర్మేషన్ ఇప్పించి , దాన్ని చూపించి ఇంటర్నల్ బెంచ్‌మార్క్‌ను మార్పించారు. టెండర్‌ను ఇమ్మీడియేట్‌గా యాక్సెప్ట్ చేయించి, రూ. 1737 కోట్లకు యాక్సెప్ట్ చేయించి రూ. 42కోట్లు ఇమ్మీడియేట్‌గా అడ్వాన్స్ ఇచ్చారు. ఇంత బహిరంగంగా దోపిడీ జరుగుతుంటే, first of all I want to ask you one question Sir . మీరు అనేక సందర్భాలలో గవర్నమెంటు ఇచ్చిన జవాబుల విషయంలో జోక్యం చేసుకుని ఏమన్నా వుంటే క్లారిఫై చేశారు. Now, are you satisfied with the reply given by the Minister? పట్టపగలే ఇంత లూటీ జరుగుతుంటే , ప్రభుత్వం ఇచ్చిన జవాబుతో మీరు సాటిస్‌ఫై అయ్యారా?

MR. SPEAKER : I have already made it very clear. Now, I have to set the records straight. This question is important for you. ఈరోజు ఇరిగేషన్ డిమాండ్స్‌ను మూవ్ చేస్తున్నాం . You can bring up this in detail. I have already permitted you, in detail you can take up .

డా. ఎన్. జనార్థన్ రెడ్డి : డిమాండ్స్‌లో ఏమి జరుగుతుంది సార్?

మిస్టర్ స్పీకర్: డిమాండ్స్‌లో ఏమి జరుగుతుందంటే ఎలా? డిమాండ్స్‌లో వివరంగా మాట్లాడుకోవడానికి అవకాశం వుంది. This is Question Hour, you have raised your questions. The Government has given its reply. I have made it very clear. If you are not satisfied with the reply you can register your protest. The issue is very clear.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, మా రిక్వెస్ట్ ఏమంటే, గవర్నమెంటు పొరపాటు చేయలేదని సమర్థించుకుంటున్నారు కదా, ఈ విషయానికి సంబంధించి జరిగిన కరస్పాండెన్స్, ఎస్టిమేట్స్ తదితర సమాచారమంతా మీదగ్గర పెట్టమనండి. మాదగ్గర కూడా వాటికి సంబంధించిన కాగితాలు కొన్ని వున్నాయి. ఏవిధంగా కరస్పాండెన్స్ చేశారు, సిఇ ఏమిచెప్పారు, ఎస్.ఇ. ఏమి చెప్పారు, తర్వాత ఏవిధంగా మార్చారు, డాక్యుమెంట్స్‌ను తర్వాత ఏవిధంగా యాక్సెప్ట్ చేశారు తదితర సమాచారానికి సంబంధించిన రికార్డులను మీదగ్గర పెట్టమనండి, పరిశీలిద్దాం . సార్, వీళ్ళు కాస్ట్ పెంచేసి ఇమ్మీడియేట్‌గా టెండర్ యాక్సెప్ట్ చేసి రూ. 42 కోట్లు అడ్వాన్స్‌గా ఇచ్చారు. ఈ సమాచారమంతా కూడా మాదగ్గర వుంది. మీదగ్గర ఒకసారి సంబంధిత డాక్యు మెంట్స్ అన్నీ పెట్టమని చెప్పండి. ఫైనాన్స్ మినిస్టర్‌గారున్నారు, మిగతా వాళ్లంతా వున్నారు, వాళ్లను కూడా పిలవండి, రికార్డులను పరిశీలిద్దాం, వాస్తవాలు బయటకు వస్తాయి.

సార్, ఇంతకు ముందే మీరు చూశారు . నోముల నర్సింహయ్యగారు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం పాటుబడిన వ్యక్తులకు రూ. 5కోట్లు ఇవ్వమని ప్రాధేయపడితే లేవని చెప్పారు. హాస్టళ్లలో చదువుకునే పిల్లలకు కనీసం ఒక పూట అన్నం పెట్ట డానికి రూ. 20కోట్లు ఇవ్వమంటే ఏడుస్తున్నారు . అలాంటిది రూ. 400 కోట్లు ఒకే ఒక కాంట్రాక్ట్‌లో రాత్రికి రాత్రే కాజేసి ఈవి ధంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వాన్ని మీరు కనీసం మందలించాల్సిపోయి ఇలా చేస్తే ఎలా సార్? ఏమి జరుగుతోందో తెలుసుకునే హక్కు మాకు లేదా? ఈ రాష్ట్ర ప్రజలకు లేదా? ఇదెవరి సొమ్ము అధ్యక్షా?

మిస్టర్ స్పీకర్ : మీరే మాట్లాడుతున్నారు కదా . Have you been denied an opportunity? మీరు ప్రశ్నలడగడా నికి అవకాశం ఇచ్చాను, గవర్నమెంటు రిప్లై ఇచ్చింది. ఈరోజు ఇరిగేషన్ డిమాండ్స్‌ను టేకప్ చేస్తున్నాం, అందులో ఇంకా వివరంగా మీరు మాట్లాడవచ్చు . ఈ సబ్జెక్ట్ మీకు ఇంపార్టెంట్, I am not disputing it. Lot of other subjects have also to be taken up. ఒక ప్రశ్న మీదే గంట సేపు చర్చిస్తే ఎలా? We have to close it. You have been given an opportunity to express your dissent. మళ్లీ మాకు అవకాశం రావడం లేదంటే ఎలా? ఒకటి, రెండు సార్లు మీరే మాట్లాడారు. You have not satisfied with the reply, hence you have been given opportunity to register your protest. This is the practice here.

డా. ఎన్. జనార్థన్ రెడ్డి : హౌస్‌ను అడ్జోర్న్ చేసి రికార్డ్స్ పెట్టమనండి సార్(ఆవేశంగా). ఒక కోటి కాదు, రెండు కోట్లు కాదు, రూ. 400 కోట్లు దుర్వినియోగం చేశారు. ఇదేమి దోపిడి, ఇదేమి రాజ్యం, ఇది దొంగల రాజ్యం సార్.

మిస్టర్ స్పీకర్ : జనార్థన్ రెడ్డిగారూ, ఈవిధంగా మాట్లాడడం ఏమీ బాగా లేదు. What is this? I have given opportunity to Devender Goud to speak. What is this ? This is not proper. You have been given opportunity to register your protest. Again what is this? This is not proper. Devender Goud garu, I

have enlightened you on the procedure. You are entitled to speak on all the subjects. As you were not satisfied with the reply, I gave you two options i.e. 1. మీరు వివరంగా చర్చించడానికి డిమాండ్స్ వున్నాయి. అందులో మాట్లాడుకోవచ్చు . 2. If you feel that it does not help you, then you can register your protest. This is the practice which is being followed here. This has to adopted. This procedure is applicable to al Members and all Parties. జనార్ధన్‌రెడ్డిగారూ, మేమే మాట్లాడుతాం, మేము చెప్పిందే వినాలంటే ఎలా? How can that be done? This is not proper, you cannot go on like this. You are entitled to register your protest. ప్రొటెస్ట్ అనుకుంటూ మళ్లీ సబ్జెక్ట్ మాట్లాడుతున్నారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, తమరిని ఇబ్బంది పెట్టాలని గాని, ఈ సభా సమయం వృధా చేయాలనే ఉద్దేశ్యం గాని మాకు లేదు. దయచేసి మా ఆవేదనను కూడా మీరు అర్థం చేసుకోవాలి. ఒక అపోజిషన్ పార్టీకి సమాచారం రావడానికి ఎన్ని ఇబ్బందులుంటాయో మీకు తెలియంది కాదు. గవర్నమెంట్ అయితే తనకు ఏ సమచారం కావాలన్నా తెప్పించుకోవచ్చు . మాదగ్గర రుజువులతో సహా సమాచారం వుంది. ఆ రుజువుల ప్రకారం రూ. 400 కోట్లను ప్రభుత్వం అవకతవకలు చేసిందని డాక్యుమెంట్లతో, ఆధారాలతో మీముందుకు వచ్చాం . తమరేమన్నారంటే, డిమాండ్స్‌లో వివరంగా చర్చించవచ్చని అన్నారు. ఇంత కంటె వేరే డిస్కషన్ ఏముంటుంది సార్? అన్ని కాగితాలు ఇక్కడే వున్నాయి. వాళ్ల ఇచ్చే ఆన్సర్ ఆవిధంగానే వుంటుంది. డిమాండ్స్‌లో ప్రత్యేకంగా ఏదైనా సమచారం వస్తుందనుకోవడం పొరపాటు . పొరపాటు చేయలేదని గవర్నమెంటు సమర్థించు కుంటోంది, పొరపాటు చేశారని మేము ఆధారాలతో సహా గట్టిగా చెబుతున్నాం . ఈనాడు మేము ప్రొటెస్ట్ చేసి కూర్చుంటే రూ. 400 కోట్లు స్వాహా చేసి తప్పించుకుంటారు. ఏదీ లేని వానికి రెండు నిముషాలు తింటే తర్వాత అయిపోతుందనే ధోరణి వారిలో వుంది. అందువల్ల దీనికి ఒక కరెక్ట్ మెకానిజం వుండాలి. మా రిక్వెస్ట్ ఏమంటే, తాము పొరపాటు చేయలేదని, న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా చేశామని ప్రభుత్వం చెబుతోంది కదా, మరి అటువంటపుడు మీదగ్గర సంబంధిత రికార్డులు పెట్టడానికి ఏమి ఇబ్బందని అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, వారు ప్రతిసారీ ఈవిధంగానే ఆరోపణలు చేస్తున్నారు, ఈరోజు కొత్త కాదు . జల యజ్ఞం మొదలైనప్పటి నుంచీ ఈవిధంగా వ్యవహరిస్తున్నారు. ప్రతి విషయంలో కూడా ఈరకమైన ఆరోపణలు, అల్లర్లు చేస్తు న్నారు. వారి దగ్గర ఏవో కాగితాలున్నాయని చెబుతున్నారు, ఇంతకు ముందు కూడా చాలా చాలా కాగితాలు ఇచ్చారు, ఓపెన్ డిబే టులో ఇచ్చారు, ఇక్కడ ఇచ్చారు, అవన్నీ కూడా మేము చూశాం . అంతకు ముందు కూడా అన్నింటికీ సమాధానం చెప్పాం. వారి దగ్గర కాగితాలేమైనా వుంటే మీకు పంపించమనండి, వాటిని మేము కూడా చూస్తా, చూసి అవసరమైతే మళ్లీ ఎంక్వైరీ చేయించి we will come back again.

MR. SPEAKER : Devender Goud garu, You can send those papers. Those papers are to be placed before the Speaker. What the Government saying is, if you send the papers, they will examine them and will get back you అని అంటున్నారు . Now, please. We will leave this issue here.

(ఈ దశలో టిడిపి సభ్యులు – ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం – దోపిడీ రాజ్యం, దొంగల రాజ్యం – అంటూ పదేపదే పెద్దపెట్టున సభలో నినాదాలు చేశారు.)

Short Notice Question No. 110-A (5324-F) has been postponed.

ఉ.11.20

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః మీ దగ్గర ఉన్న సమాచారాన్ని పంపండి. The papers will be sent to Government. The Government said that they would examine and get back. I will forward them to the Government. ఇష్యూ క్లోజ్ కాలేదు కదా. దీనిలో యాంబిగ్విటీ లేదు నర్సింహయ్యగారూ. వారు అడిగిన ప్రశ్నకు They have responded. You please the papers and I will forward them to the Government. The papers will be examined and the Government will come back. That is what he has said. అది ప్రభుత్వ డిమాండ్.

(టిడిపి సభ్యులు వెల్ వద్దకు వచ్చి రు.400 కోట్ల ప్రజా ధనాన్ని కాపాడాలి, ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం అనే నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మీరు కొన్ని అభ్యంతరాలు, అబ్జక్షన్సు చెప్పారు. మీ దగ్గర ఉన్న సమాచారాన్ని పంపండి. I will forward them to the Government and the Government will examine and come back. He has agreed to it. మీ దగ్గర ఉన్న సమాచారాన్ని పంపండి. దానికి ఒప్పుకున్నారా, లేదా? మాటర్ క్లోజ్ కాలేదు. మీ దగ్గర ఉన్న సమాచారం పంపిస్తే they will examine and come back. I am sorry Narasimhaiah garu. Devender Goud garu, you have been given opportunity. ఆ డిమాండ్ స్పీకర్ దగ్గర పెట్టమని వారు చెప్పారు. The Minister said that he would examine and come back. I have to get back to the agenda. Right now, we are moving to the demands. Inspite of it, what is this? What more do you want?

( అదే రీతిలో టిడిపి సభ్యుల వెల్ వద్దనే ఉండి అంతరాయం కలిగించసాగారు.)

ఈ విధంగా అయితే ఇబ్బందండీ. ఇష్యూ క్లోజ్ కాలేదు. I have to get back to the agenda. వేరే అంశాలు టేకప్ చేయాలి కదా.

Tea break for ten minutes.

(The House then adjourned at 11.23 A.M for Tea break.)

**(The House met at 11.57 a.m. after the tea break with the Hon'ble Speaker in the Chair.)**

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

MR. SPEAKER : All the Papers are deemed to have been laid on the Table of the House.

"A copy of the 61st Annual Report of Praga Tools Limited for the year 2004-2005, in compliance with Section 619 of the Companies Act, 1956."

MR. SPEAKER : Short Notice Questions are postponed to tomorrow.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము -1)

(INTERRUPTIONS FROM SRI CHADA VENKAT REDDY AND SRI E. PRATAP REDDY)

MR. SPEAKER : Venkat Reddy Garu, Pratap Reddy Garu, I have been saying that Short Notice Questions are postponed to tomorrow. Now, let us go to Demands.

## 2006-2007సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు)

గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై మొదటిరోజు ఓటింగు

అభ్యర్థన నెం. **XXXIII (33) -** పెద్దతరహా, మధ్య తరహా నీటిపారుదల

అభ్యర్థన నెం. **XXXIV (34) -** అడవులు,పర్యావరణం శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, చిన్న తరహా నీటిపారుదల

అభ్యర్థన నెం. **XXXV (35) -** సమాచారం, పౌర సంబంధాలు, ఇంధనం, బొగ్గు గనుల

అభ్యర్థన నెం. **XI (11) -** రోడ్లు, భవనాలు, ఓడరేవుల (ప్రతిపాదించబడినవి)

MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI PONNALA LAXMAIAH ) : Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.12012,92,14,000/- under Demand No.XXXIII (33) - Major and Medium Irrigation."

MINISTER FOR FOREST, ENVIRONMENT, SCIENCE, TECHNOLOGY AND MINOR IRRIGATION (SRI S. VIJAYARAMA RAJU) : Speaker Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.769,00,66,000/- under Demand No.XXXIV (34) - Minor Irrigation."

MINISTER FOR INFORMATION, PUBLIC RELATIONS, ENERGY AND COAL (SRI MOHD. ALI SHABBIR): Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1541,89,61,000/- under Demand No. XXXV (35) - Energy."

ON BEHALF OF MINISTER FOR ROADS, BUILDINGS AND PORTS, MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI PONNALA LAXMAIAH ) : Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1752,73,14,000/- under Demand No.XI (11) - Roads, Buildings and Ports

MR. SPEAKER : Demands Moved. Cut Motion Nos. from 1 to 316 are deemed to have been moved.

మ. 1200

## సభా కార్యక్రమము

దీనిపైన ఏమి చేయాలో నేను చెబుతాను. What has to be done and what willl be done, I will inform you. Go back to your seats. Whatever has to be done, I will tell you. Please go back to your seats.

(INTERRUPTIONS)

Go back to your seats. మీమీ సీట్లకు వెళ్లండి.

(INTERRUPTIONS CONTINUED)

ఇప్పుడే డిమాండ్స్ మూవ్ చేశాము. You can speak in the Demands. There is no way we can function like this. You do not want me to run the House.

(INTERRUPTIONS)

MR. SPEAKER : The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(Then the House adjourned at 12.03 p.m. to meet again at 8.30 a.m. on Friday, the 3rd March, 2006.)